ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
SECUNDERABAD, ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126 Redg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం *

సంపుటి 11 : సంచిక 306 * సికింద్రాబాద్ 13—8—1971 శుక్రవారం * 4 పేజీలు : 13 పైసలు

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH SECUNDERABAD

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-35
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

శ్యామలా నగలు (అచ్చపు) బంగారు కవరింగ్ చేయబడినవి
సారదా జ్యూయలరీ మార్టు
సెక్రటేరియట్ రోడ్డు నెం. 1-10-60-6.
లకడికపూల్ * హైదరాబాద్-20.

కుటుంబ సభ్యులతోసహా భారత దౌత్యసిబ్బంది ఢాకానుండి ఢిల్లీచేరిక

డిప్యూటీ హైకమిషన్‌లో పనిచేసిన 61 మంది తూర్పుబెంగాలీలు రాక

న్యూఢిల్లీ ఆగస్టు 12 (యు ఎన్ ఐ పి.టి.ఐ.)

దాదాపు నాలుగున్నర మాసాలు గృహ నిర్బంధంతో సహా అనేక కష్టాలు భరించిన తర్వాత, ఢాకాలోని భారత మాజీ డిప్యూటీ హైకమిషన్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు మొత్తం 257 మంది రెండు విమానాలలో నేటి మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చి, తిరిగి స్వేచ్ఛావాయువులు పీల్చారు.

భారత దిప్యూటీ హైకమిషనర్ కార్యాలయంలో ఉద్యోగులుగా ఉండిన తూర్పు బెంగాలీలు, వారి కుటుంబ సభ్యులు 61 మందికూడా భారత దౌత్య సిబ్బందితో కలసి ఢిల్లీకి చేరారు.

ఢాకాలోని భారత దౌత్య సిబ్బంది కలకత్తాలోని పాకిస్తాన్ మాజీ హైకమిషన్‌కు చెందిన పశ్చిమ పాకిస్తానీ ఉద్యోగుల మార్పిడికి స్విస్ ప్రతినిధుల పలుకుబడి ఫలితంగా కుదిరిన అంగీకారంమేరకు ఢాకానుండి రెండు విమానాలలో భారత దౌత్యసిబ్బంది తిరిగివచ్చారు.

మధ్యాహ్నం 12 గంటల దాటిన కొద్ది నిమిషాలకు తొలి విమానం పాలం విమానాశ్రయంలో దిగినది. ఢాకాలో డిప్యూటీ హైకమిషనరుగా పనిచేసిన శ్రీ ఎ. ఎన్. సేన్‌గుప్తతో సహా మొత్తం 167 మంది ఆ విమానంలో ఉన్నారు. అది స్విస్ విమానం. ఆ తర్వాత కొద్ది నిమిషాలలో రెండవ విమానం వచ్చినది. ఇది సోవియట్ యూనియన్ విమానం. ఈ విమానంలో 100 మంది వచ్చారు.

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి.ఎన్. కౌల్, భారతదేశంలో స్విట్జర్లాండ్ రాయబారి ఫిట్జ్ రిఎల్, విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ ఎన్.కె. బెనర్జీ, అదనపు కార్యదర్శి శ్రీ అవతార్‌సింగ్, ఇతర అధికారులు విమానాశ్రయానికి హాజరై ఢాకానుండి తిరిగివచ్చిన దౌత్యసిబ్బందికి స్వాగతం చెప్పారు. శ్రీ సేన్‌గుప్త సహధర్మచారిణి ఇద్దరు కుమార్తెలు, ఒక పసివాడుకూడా విమానాశ్రయానికి వచ్చారు. శ్రీమతి సేన్‌గుప్త ఢాకానుండి కొంతకాలంక్రితం భారతదేశానికి తిరిగివచ్చారు.

ఢాకాలో తాము అనుభవించిన కష్టాలకు సూచనగా భారత దౌత్యసిబ్బంది వదనాలు వాడిపోయి, కళావిహీనంగా ఉన్నాయి. విమానం మెట్లు దిగుతుండగా వారిలో పెక్కువంది ముఖాలపై నలిదాగులు కనిపించాయి. నాలుగు నెలలుగా కాలు బయటపెట్టకుండా కాలం గడిపిన పసిపిల్లల సంరక్షణకి హద్దులేకపోయింది.

గదిలంగడిచి గడిచిన నట్టి భారతదౌత్య సిబ్బంది భావిస్తున్నారని శ్రీ సేన్‌గుప్త విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు. తమ మార్పిడికి కృషిచేసిన స్విస్ రాయబారికి ధన్యవాదాలు తెలిపారు.

ఢాకా దౌత్య కార్యాలయంలో బందీలుగా పనిచేసిన శ్రీ కె. సి. [illegible] తీవ్ర అస్వస్థుడుగా ఉన్నందున ఆయనను [illegible] పెట్టి తీసుకువచ్చారు. ఉదరకోశ సంబంధమైన వ్యాధితో బాధపడుతున్న శ్రీ చక్రపాణిని విమానాశ్రయంనుండి నేరుగా ఆసుపత్రికి తీసుకెళ్ళారు.

పాక్ సిబ్బంది ప్రయాణం

కలకత్తా :- కలకత్తాలోని పాకిస్తాన్ మాజీ డిప్యూటీ హైకమిషనరుకు చెందిన [illegible] వందిమంది పశ్చిమ పాకిస్తానీ సిబ్బంది మాజీ డిప్యూటీ హైకమిషనర్ మెహిదీ పసూద్‌తోసహా నేడు ఇక్కడనుండి విమానంలో రావల్పిండికి బయలుదేరారు.

ఇరాన్‌కు చెందిన బోయింగ్ విమానం పాకిస్తాన్ దౌత్యసిబ్బంది వారి కుటుంబ సభ్యులు మొత్తం 140 మందితో ఉదయం 1-45 గంటలకు దమ్‌దమ్ విమానాశ్రయంనుండి బయలుదేరినది.

విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడడానికి మెహిదీపసూద్ నిరాకరించి "మీరు కావలసినన్ని ఫొటోలు తీసుకోండి కాని నేను మాత్రం మీతో మాట్లాడను" అన్నారు.

అయన విమానంఎక్కడానికి పూర్వం విదేశాంగశాఖ అధికారి శ్రీ ఆశోక్ కుమార్ రాయ్‌తో కరచాలనంచేశారు.

ఢాకాలోను, కలకత్తాలోను దౌత్య సిబ్బంది మార్పిడి స్విస్‌ప్రతినిధుల పర్యవేక్షణ క్రింద జరిగింది.

పిచ్చికుక్కల బెడద నివారణ ఎవరిశాఖ ?

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 12

ఊళ్ళలో పిచ్చికుక్కలబెడద నివారణ చేయవలిసిన అధికారులెవరని సి.పి.ఐ. సభ్యుడు శ్రీ వి. వి. కృష్ణారావు నేడు విధానపరిషత్‌లో ప్రశ్నించారు.

తమ గ్రామంలో పిచ్చికుక్కల బెడద ఎక్కువైపోయి దని నిర్మల్ మండే మూరంధూదాలని నిజామాబాద్ జిల్లా చిల్కగ్రామం సర్పంచ్ ఆరోగ్య శాఖవారికి వ్రాశారు. అది తమదని కాదని పశుపోషణ శాఖవారు చెప్పవలసిన పని అనీ ఆరోగ్యశాఖ వారు వాని పంపారు. వారివలో అతనికి తెలియదని. ఎవరికి వ్రాయాలో తెలుపాలని శ్రీ కృష్ణారావు కోరారు.

విధానసభలో హాజరుగా ఉన్న వ్యవసాయమంత్రి శ్రీ కాశాని వెంకటరత్నం ఈవిషయంపరిశీలించ గలనని హామీ ఇచ్చారు.

సిరియా-జోర్డాన్ సరిహద్దులలో భీషణపోరాటం

దమాస్కస్ ఆగస్టు 12 (రాయిటర్)

సిరియా-జోర్డాన్ సరిహద్దులలో భీషణ సంగ్రామం జరుగుతున్నట్లు తెలుస్తున్నది. నాలుగు జోర్డాన్ టాంకులను ధ్వంసంచేసినట్లు సిరియా సైనిక ప్రతినిధి పేర్కొన్నారు.

సిరియా భూభాగంపై పటువగ ఈ నాలుగు జోర్డాన్ సెంచురియన్ టాంకులను సాయంకాలం 6-30 గంటలకు భారతకాలమానం ప్రకారం 10 గంటలకు ధ్వంసంచేసి దుస్సాహసం చేసినట్లు ఆ సైనిక ప్రతినిధి అన్నారు.

గ్రోమికో మాస్కో చేరిక

మాస్కో, ఆగస్టు 12

సోవియట్ విదేశాంగమంత్రి గోమికో నేడు ఢిల్లినుండి తిరిగి వచ్చారు.

రూపాయికి కిలోపండుమిర్చి డిపోలద్వారా బియ్యం సరఫరా

పభుత్వం ప్రతిపాదనను పరిశీలిస్తున్నదని విధానసభలో ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 12

దుర్భిక్ష ప్రాంతాలలో బౌతిక ధాన్యం దుకాణాలను ఏర్పాటు చేసి రూపాయికి కిలోబియ్యాన్ని విక్రయించవలసిందిగా కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నది.

బడ్జెట్‌లోని రెవిన్యూ పద్దులపై విధానసభలో జరిగిన చర్చలో కొందరుసభ్యులు బౌకరేటుపై బియ్యాన్ని ఎందుకు సరఫరా చేయరాదని ప్రశ్నించారు. రెవిన్యూమంత్రి చర్చకు సమాధానం ఇచ్చిన తర్వాత ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి పై విధంగా తెలిపారు.

భూమిశిస్తు, ప్రభుత్వ స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ, దామినీకరణ ఎక్సైజు శాఖ ఇతరమార్గాల నుంచాలు అన్నవిషయాలు, ప్రభుత్వం చేసే వ్యాపారానికి సంబంధించిన విషయాలపై పెట్టబడికి సంబంధించిన బడ్జెట్ పద్దులను నేడు విధానసభ ఆమోదించినది.

ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించదలచిన కోత తీర్మానాలను అన్నింటిని సభ తోసివేసినది.

తొలుత రెవిన్యూ మంత్రి వి తిమ్మారెడ్డి చర్చకు సమాధానమిస్తూ ప్రభుత్వం రేషన్ షాపులద్వారా బౌకరేటుపై ఆహారధాన్యాల విషయమై ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుంటుందని పండుగ సాయాన్ని అందచేసి ఏర్పాట్లను కూడా చేయగలదని హామీ ఇచ్చారు.

తక్కువ ఇతర పద్దులను రెవిందని వారిపై ప్రభుత్వప్రైవేటీకరణ చేయకుండా ఉండే విధంగా ప్రభుత్వం ఆలోచించ గలదని రెవిన్యూమంత్రి తెలిపారు.

రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితి తీవ్రరూపం దాల్చనున్నదని, పేద ప్రజలు ఇబ్బందులకు గురవకుండా ప్రభుత్వం అవసర చర్యలను చేపట్టగలదని సహాయశాఖ మంత్రి పి. వి. నరసింహారావు తెలిపారు.

ఏసీ దేవయ్య (ప్రజాసోషలిస్టు) విసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ తేదీన పరిచయం చేసిన రిలీఫ్ పనికి దురదృష్టకరమైన అనవసరంగా ఆలస్యం అవుతున్నదని ఈ కేసు దర్యాప్తును త్వరలో పూర్తి చేయించ వలసినదిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే కోరుతున్నదని తెలిపారు.

సంబియార్‌కు ప్రభుత్వంనుండి పెన్షన్ చెల్లించలేదని, రిటైర్మెంట్ అర్హతే కూడా ఆయనను ప్రశ్నించుట్ చేయవద్దని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వ క్షేత్రాల సంస్థ అధ్యక్షులుగా ఎం. ఆర్. కృష్ణ

న్యూఢిల్లీ ఆగస్టు 12 (యు ఎన్.ఐ)

ప్రభుత్వరంగంలోని పశుత్వ క్షేత్రాల సంస్థ అధ్యక్షులుగా, పౌరి శాఖాభివృద్ధి శాఖ మాజీ మంత్రి శ్రీ ఎం ఆర్. కృష్ణ నేడు పదవీ స్వీకారం చేశారు.

బకాయిల వసూళ్ళపై వాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 12

అనావృష్టి పరిస్థితులదృష్ట్యా తక్షావి రణాలను, రెవిన్యూ బకాయిలను తదితర రణాలను వసూలు చేయ బోవడంలేదని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ వసూళ్ళు జరుగుతున్నందున ఈ విషయంపై చర్చ జరగాలని కోరుతూ పలువురు ప్రతిపక్ష సభ్యులు ప్రవేశ పెట్టదలచిన వాయిదా తీర్మానానికి విధానసభలో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు అనుమతి నిరాకరించారు.

అనావృష్టిపరిస్థితిపై సభలో ఇదివరకే చర్చజరిపారని సభవారి పరిశీలనలో ఉన్న రెవిన్యూ పద్దులపై చర్చసమయంలో ఈ విషయాన్ని ప్రస్తావనకు తీసుకురావచ్చునని స్పీకర్ అన్నారు.

ఈ విషయంగురించి చర్చకు కొంత సమయాన్ని కేటాయించేదానికిగల అవకాశాలను పరిశీలించడానికి వివిధ పార్టీల నాయకులతో సంప్రదించేందుకు ఉపక్రమిస్తానని కూడా స్పీకర్ తెలిపారు.

కరువు పరిస్థితిపై వివరాలు ఢిల్లీకి బ్రహ్మానందరెడ్డి రాక

న్యూఢిల్లీ ఆగస్టు 12 (యు ఎన్ ఐ)

రాష్ట్రంలో తలెత్తి పరిణమిస్తున్న గూర్చి ప్రధానికి ఇతర కేంద్ర మంత్రులకు వివరించడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడికి వచ్చారు.

కరువు పరిస్థితులను తట్టుకోడానికి కేంద్రం సహాయం గురించి గోధుమ, దాన్యాల సరఫరా గురించి ఆయన కేంద్ర నాయకులతో చర్చిస్తారని తెలుస్తున్నది. ఇదే సమయంలో విధాన పరిషత్తులో తెలంగాణా గురించి చర్చిస్తారని అక్షరాల వార్త తెలుస్తున్నది.

ముజీబ్ ప్రాణాల రక్షణకై ఢాంట్ కు ప్రధాని విజ్ఞప్తి

పాక్ నియంతల చర్యపై రాజ్యసభ ఆంక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (పి టి ఐ.)

షేక్ ముజీబుర్ రెహమాన్‌ను ఉరితీయకుండా రక్షించడానికిగాను ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను ఇస్లామాబాద్‌కు హుటాహుటిన వెళ్ళవలసిందిగా కోరడంతోసహా, గెకొనవలసిన చర్యలను గూర్చి ప్రభుత్వం పరిశీలించ గలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు రాజ్యసభలో చెప్పారు.

భారతదేశం గెకొనేట్టి చర్యఅయినా ముజీబ్ ప్రాణాలకు ముప్పుతెచ్చేదిగా ఉండరాదని ఆమెఅన్నారు. పాక్ సైనిక న్యాయస్థానం ముజీబ్ పై బూటకపు విచారణ ప్రారంభించడంపట్ల తీవ్రఆందోళన వ్యక్తంచేసినా రాజ్యసభలో పలువురు సభ్యులు వనంగించారు. నాగరిక ప్రపంచంలో ఎక్కడా ఇట్టి విచారణ కనీవినీ ఎరుగనని ఇది అంతర్జాతీయ న్యాయసూత్రాలకు పూర్తిగా విరుద్ధమని బైర్నన్ శ్రీ ఎన్ పాశక్ అన్నారు.

షేక్ అబ్దుల్లా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (పి టి ఐ)

షేక్ ముజీబుర్‌రహమాన్‌పై విచారణను ఉపసంహరించుకొని విచారణకి సంబంధించిన వారందరికి, అంగీకార యోగ్యం, గౌరవప్రదంగా ఉండే రాజకీయ పరిష్కార సాధనకై చర్చలు జరపాలని పాక్ ప్రభుత్వాధినేతకు షేక్ అబ్దుల్లా నేడు విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌కు నేడు పంపిన టెలిగ్రామ్‌లో షేక్ అబ్దుల్లా పైవిధంగా విజ్ఞప్తి చేశారు. ముజిబుర్ రహమాన్‌పై విచారణ జరిపే విషయం పునరాలోచన జరపవలసిందిగా ఆయన సూచించారు. ఈ విచారణ తూర్పు పాకిస్తాన్ పనుల్కు శాశ్వత పరిష్కారాన్ని కూలదోయడానికి తోడ్పడ జాలదని ఆయన తెలిపారు.

కలకత్తాలోని పశ్చిమ పాకిస్తాన్ ఉద్యోగులు రావల్పిండి పయనం

న్యూఢిల్లీ ఆగస్టు 12 (యు ఎన్ ఐ పి.టి.ఐ.)

దాదాపు నాలుగున్నర మాసాలు గృహ నిర్బంధంతో సహా అనేక కష్టాలు భరించిన తర్వాత, ఢాకాలోని భారత మాజీ డిప్యూటీ హైకమిషన్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు మొత్తం 257 మంది రెండు విమానాలలో నేటి మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చి, తిరిగి స్వేచ్ఛావాయువులు పీల్చారు.

భారత దిప్యూటీ హైకమిషనర్ కార్యాలయంలో ఉద్యోగులుగా ఉండిన తూర్పు బెంగాలీలు, వారి కుటుంబ సభ్యులు 61 మందికూడా భారత దౌత్య సిబ్బందితో కలసి ఢిల్లీకి చేరారు.

ఢాకాలోని భారత దౌత్య సిబ్బంది కలకత్తాలోని పాకిస్తాన్ మాజీ హైకమిషన్‌కు చెందిన పశ్చిమ పాకిస్తానీ ఉద్యోగుల మార్పిడికి స్విస్ ప్రతినిధుల పలుకుబడి ఫలితంగా కుదిరిన అంగీకారంమేరకు ఢాకానుండి రెండు విమానాలలో భారత దౌత్యసిబ్బంది తిరిగివచ్చారు.

మధ్యాహ్నం 12 గంటల దాటిన కొద్ది నిమిషాలకు తొలి విమానం పాలం విమానాశ్రయంలో దిగినది. ఢాకాలో డిప్యూటీ హైకమిషనరుగా పనిచేసిన శ్రీ ఎ. ఎన్. సేన్‌గుప్తతో సహా మొత్తం 167 మంది ఆ విమానంలో ఉన్నారు. అది స్విస్ విమానం. ఆ తర్వాత కొద్ది నిమిషాలలో రెండవ విమానం వచ్చినది. ఇది సోవియట్ యూనియన్ విమానం. ఈ విమానంలో 100 మంది వచ్చారు.

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి.ఎన్. కౌల్, భారతదేశంలో స్విట్జర్లాండ్ రాయబారి ఫిట్జ్ రిఎల్, విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ ఎన్.కె. బెనర్జీ, అదనపు కార్యదర్శి శ్రీ అవతార్‌సింగ్, ఇతర అధికారులు విమానాశ్రయానికి హాజరై ఢాకానుండి తిరిగివచ్చిన దౌత్యసిబ్బందికి స్వాగతం చెప్పారు. శ్రీ సేన్‌గుప్త సహధర్మచారిణి ఇద్దరు కుమార్తెలు, ఒక పసివాడుకూడా విమానాశ్రయానికి వచ్చారు. శ్రీమతి సేన్‌గుప్త ఢాకానుండి కొంతకాలంక్రితం భారతదేశానికి తిరిగివచ్చారు.

ఢాకాలో తాము అనుభవించిన కష్టాలకు సూచనగా భారత దౌత్యసిబ్బంది వదనాలు వాడిపోయి, కళావిహీనంగా ఉన్నాయి. విమానం మెట్లు దిగుతుండగా వారిలో పెక్కువంది ముఖాలపై నలిదాగులు కనిపించాయి. నాలుగు నెలలుగా కాలు బయటపెట్టకుండా కాలం గడిపిన పసిపిల్లల సంరక్షణకి హద్దులేకపోయింది.

గదిలంగడిచి గడిచిన నట్టి భారతదౌత్య సిబ్బంది భావిస్తున్నారని శ్రీ సేన్‌గుప్త విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు. తమ మార్పిడికి కృషిచేసిన స్విస్ రాయబారికి ధన్యవాదాలు తెలిపారు.

ఢాకా దౌత్య కార్యాలయంలో బందీలుగా పనిచేసిన శ్రీ కె. సి. [illegible] తీవ్ర అస్వస్థుడుగా ఉన్నందున ఆయనను [illegible] పెట్టి తీసుకువచ్చారు. ఉదరకోశ సంబంధమైన వ్యాధితో బాధపడుతున్న శ్రీ చక్రపాణిని విమానాశ్రయంనుండి నేరుగా ఆసుపత్రికి తీసుకెళ్ళారు.

రెండు విభాగాలుగా విద్యాశాఖ విభజన

విధానపరిషత్తులో మంత్రి వి. నరసింహారావు వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 12

రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజారిపోకుండా చూడవలసిన బాధ్యతను జవాబుదారీతనం నిర్ణయించడానికి విద్యాశాఖను పరిపాలన ఎకదిమితో అనిరెండు వేర్వేరు విభాగాలుగా చేసినట్లు విధానమండలిలో తెలిపారు. పాఠశాలలో పనిచేసే తరగతి పదవతరగతి మినహా పరీక్షలు పెట్టి విద్యార్థులను పరీక్షలు రాసేటట్టుగా చేయడం పాఠ్య పుస్తకాలు లభ్యతలను అప్పగించుతారని విద్యార్థులు చదువును మధ్యలో వదిలివేయడానికి కూడా అదే సంస్థ పద్ధతిని రూపొందించుతుందని శ్రీ నరసింహారావు తెలిపారు.

విద్యాసంస్థలు పదింపు వేయడానికి ఏర్పాటుచేసే పై పదవులకు సవర్ణులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని పరీక్ష రద్దు అనేది ప్రధానమైన సంస్కరణ అని ఈ నిర్ణయాన్ని అమలు పరచడంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని విద్యామంత్రి తెలిపారు.

ప్రభుత్వం ఐదవతరగతిలో కామన్ పరీక్షను పెట్టడానికి యోచిస్తున్నదని ఈ పరీక్షలో ఉత్తీర్ణులు కానివిద్యార్థులను డిటెయిన్ చేయడం జరుగదని ఆయన తెలిపారు.

తొలుత చర్చలో పాల్గొన్న సభ్యులు పరీక్షల రద్దు ఆహ్వానించినా ఇది సమగ్రమైన సంస్కరణకాదని అన్నారు. ప్రస్తుత పరీక్షా విధానాన్ని సంస్కరించవలసిన అవశ్యకత కలదని వారు సూచించారు.

ఈరోజు చర్చలో పి. భుజంగరావు డి. సుబ్రహ్మణ్యం, బి. మల్లారెడ్డి పాల్గొన్నారు.

సంబియార్ కేసు కేంద్ర పరిశీలనలో ఉన్నదని విధానసభలో వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 12

నాలుగు సంవత్సరాల క్రితమే మాజీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ. కె. సంబియార్ కేసును కేంద్ర పేరవిశేషాధికార సంస్థ దర్యాప్తునకు నివేదించినా అది ఇంకా భారత ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ఏమీ చేసేస్థితిలోలేదని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు విధాన సభలో తెలిపారు.

ఏసీ దేవయ్య (ప్రజాసోషలిస్టు) విసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ కేసును పరిచయం చేసిన రిలీఫ్ పనికి దురదృష్టకరమైన అనవసరంగా ఆలస్యం అవుతున్నదని ఈ కేసు దర్యాప్తును త్వరలో పూర్తి చేయించ వలసినదిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే కోరుతున్నదని తెలిపారు.

సంబియార్‌కు ప్రభుత్వంనుండి పెన్షన్ చెల్లించలేదని, రిటైర్మెంట్ అర్హతే కూడా ఆయనను ప్రశ్నించుట్ చేయవద్దని ముఖ్యమంత్రి అన్నారు.

టిటిఎస్ తెలంగాణలో పతనదారి

విధానాన్ని రద్దుచేయాలని కాటన్ పరిస్థితుల దృష్ట్యా కొన్ని మినహాయింపులను ఇతర వసూళ్ళను నిలుపుచేయాలని, బౌతికధాన్యం దుకాణాలను పక్క గానం గిడ్డంగులను ఏర్పాటు చేయాలని కోరారు.

కాటన పరిస్థితులవల్ల ఆకలిబాధల

(మిగతా 2వ పేజీలో

బస్సులలో టిక్కెట్టు కొనడం పూర్తిగా ప్రయాణీకుల బాధ్యత

త్వరలో నిర్ణయం గైకొనునన్నట్టు విధాన సభలో మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 12

బస్సు వయాణీకులు టిక్కెట్టు కొనవలసిన బాధ్యత పూర్తిగా ప్రయాణీకులకు సంబంధించిన విషయంగా పరిగణించి, నిబంధనలను ఉల్లంఘించిన వారిని విచారణ చెయ్యడంకోసం సంచార న్యాయస్థానాలను ఏర్పాటు చెయ్యడమనేవిషయం హైకోర్టు పరిశీలనలోఉందనీ ఈవిషయంలో నిర్ణయం తీసుకుంటారని నేడు విధాన సభలో రవాణా శాఖ మంత్రి డాక్టర్ యం యన్ లక్ష్మీనరసయ్య చెప్పారు.

శ్రీ బి. దేవీదాస్, మరి నలుగురు సభ్యులు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానంగా మంత్రి ప్రకటన చేస్తూ, ఆర్.టి.సి బస్సులలో ప్రయాణీకులు టిక్కెట్టు కొనడం ప్రయాణీకుల బాధ్యతగా నిర్ణయిస్తూ ప్రభుత్వం గత సంవత్సరమే నియమావళి జారీ చేసిందని తెలియచేశారు.

ఆ నియమావళిలోని కొన్ని అంశాలపై పాఠోర్థ సృష్టీకరణలు కోరిందనీ, పాఠోర్థ పేర్కొన్న అంశాలపై వివరాలను ప్రభుత్వం ఇదివరకే తెలియజేసిందని దాశరథి లక్ష్మీ నరసయ్య చెప్పారు.

ఈ సంవత్సరం కూడా ఆహార ధాన్యాల ఉత్పత్తిలో కొనసాగించ గలమని ఆయన అన్నారు. 1970-71 ఉత్పత్తి స్థాయి 8-5 శాతం పెరుగుదల పదికోట్ల అర్థవైలలల టన్నుల పంట రాగలదని అంచనా చేసే జాతీయంగా దిగుబడి అయిన పంట పది కోట్ల టెబ్బలు లక్షల టన్నులు.

ఖామ పరిస్థితి లేర్పడ్డ రాష్ట్రాలకు కావలసిన అన్ని విధాల సహాయాన్ని కేంద్రం అందజేయగలదనికూడా ఆయన హామీ ఇచ్చారు.

ఇలాటి హామీనే పరదలకుగురైన రాష్ట్రాలకు నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె ఎల్ రావు కూడా ఇచ్చారు.

చర్చలో దాదాపు 50 మందికిపైగా సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వ సమృద్ధిగా ఉన్నట్టు లోక్‌సభలో ఫక్రుద్దీన్ అహ్మద్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 12 (యు యన్ ఐ)

వరదలవల్లగానీ, ఖామవల్లగానీ దేశంలో ఏభాగంలో కొరత ఏర్పడినా నివారించడానికి ఆహారధాన్యాల నిలవలు సమృద్ధిగా ఉన్నాయని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమద్ నేడు లోక్‌సభలో హామీఇచ్చారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో సంభవించిన వరదలు, ఖామపరిస్థితిపై నాలుగు గంటలసేపు జరిగిన సంయుక్త చర్చకు సమాధానంచెప్పుతుకాలంకలిసిరాకపోయినా 1970-71 లో ఉన్న ఉత్పత్తి స్థాయిని [illegible]

చట్టమైన తర్వాతనే రాజ్యాంగ సవరణ బిల్లుపై పరిశీలన

రిట్ పిటిషన్ కొట్టివేస్తూ సుప్రీంకోర్టు విపరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (యు.ఎన్ ఐ)

రాజ్యాంగం 24 25వ సవరణబిలులను పరిశీలించి అమోదించే అధికారం పార్లమెంటుకు లేదనిపేర్కొంటూ సానికజర్జ్ లిన్మ్ పి ఎల్ లఖన్‌పాల్ దాఖలు చేసిన రిట్ దరఖాస్తును పరిశీలనసాయిలోనే ధిల్లీహైకోర్టు నేడు కొట్టివేసినది.

పార్లమెంట్‌లో బిల్లుల పరిశీలన పూర్తయిఅదిచట్టంఅయ్యేవరకు యీకోర్టు జోక్యం చేసుకోదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

పోలీస్ వాన్ బోల్తాపడగా కాన్‌స్టేబిల్ మృతి

కటక్, ఆగస్టు 12 (పి.టి.ఐ)

ఒరిస్సా పోలీసులకు చెందిన వాన్ శ్రీకాకుళం జిల్లాలో సోంపేట ఇచ్ఛాపురంమధ్య జాతీయరహదారిలో ప్రయాణంచేస్తూ ప్రమాదానికి గురియై బోల్తాపడిపోయిన సందర్భంగా ఒక పోలీస్ కాన్‌స్టేబిల్ మరణించటమూ, ఇద్దరు కాన్‌స్టేబిల్స్‌కు గాయాలు తగలటమూ సంభవించింది.

అత్యంత రహస్యంగా లైలాపూర్ జైలులో ముజీబ్ విచారణ

భారతీయులు విడిపించుకుపోతారనే భయంతో గోప్యంగా వ్యవహరిస్తున్నట్టు పాక్ వర్గాలవివరణ

లైలాపూర్, పాకిస్తాన్ ఆగస్టు 12 (ఎ.పి)

అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్ విచారణను రహస్యంగా ఉంచాలని పాకిస్తాన్ సైనికపాలకులు ప్రవయత్నాలు చేసున్నప్పటికి ఇక్కడికి ఆరు కిలోమీటర్ల దూరాన నిర్మాణంలో ఉన్న జైనగోడల్లో స్వేచ్ఛకోసం చట్టబద్ధంగా ఆయన తుది పోరాటం సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

జైలులో పనిచేసే కార్మికులు అందజేసిన సమాచారం ప్రకారం అవామీలీగ్ నాయకుడు జైలులో ఒక ఎయిర్ కండిషన్డు గదిలో ఉంటున్నట్లు, ఆయన వెంట ఒక డాక్టర్ ఉన్నట్లు, అన్నం తింటున్నట్లు తెలుస్తున్నది.

జైలు గోడలచుట్టూ దృఢమైన కాపలా ఉన్నది.

ప్రొంటియర్ ఫోర్సు రెజిమెంటుకు చెందిన ఒక సైనికాధికారి జైలు ఇనుప కటకటాలనుండి బయటికి వచ్చి లైలాపూర్‌లోని ఈ జైలులో ఎవరూలేరని ఎట్టి విచారణా జరగడంలేదని ప్రవతికా ప్రతి విధులకు చెప్పారు.

భారతీయ స్వచ్ఛంద సైనికులు వచ్చి జైలులోనుండి షేక్ ముజిబుర్ రహమాన్‌ను విడిపించుకొని పారిపోకుండా జాగ్రత్త పడటానికి రహస్యంగా ఉంచడం అవసరమైనదని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించినది.

వేలాది జనసంఘ కార్యకర్తల అరెస్టు

న్యూఢిల్లీ ఆగస్టు 12 (యు ఎన్. ఐ)

బంగ్లాదేశ్‌ను గుర్తించాలని జనసంఘం చేస్తున్న ఆందోళనలో భాగంగా నేడు వేల మందికిపైగా కార్యకర్తలు అరెస్టయినారు. 150 బస్సులలో పోలీసులు వీరందరినిజైలు శిబిరాలకు తీసుకువెళ్ళారు.

ఐదు లక్షల మంది ప్రజలు పాల్గొన్న ఒక బహిరంగ సభ జరిగింది. బంగ్లాదేశ్‌ను గుర్తించకుండా సోవియట్ యూనియన్‌తో కలసి మన ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఈ సభలో జనసంఘం అధ్యక్షుడు శ్రీ బాజపేయి ఆరోపించారు.

కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ ఆగస్టు 12 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ పరిస్థితిని గూర్చి, భారత-రష్యాలమధ్య కుదుర్చుకున్న ఒప్పందాన్ని గూర్చి చర్చించడానికిగాను భారతీయ జనసంఘం కార్యవర్గం రేపు అత్యవసరంగా ఢిల్లీలో సమావేశమౌతున్నది.

శాంతి నెలకొన్న పిదప రాజేంద్రనగర్ కాలేజీలు తెరుస్తారు మంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరా

పంచాంగం

శుక్రవారం ఆగస్టు 13

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్ నామ సంవత్సర శ్రావణ కృష్ణ అష్టమి క్రాంతి గం 5-34 నిముల వరకు తదుపరి నవమి. భరణి సాయంత్రం గం. 4-34 నిముల వరకు తర్వాత కృత్తిక వర్జ్యం రాత్రి (తెల్లవారుజామున) గం 4-19 నిముల నుండి గం 5-42 నిముల వరకు

దినమంతయూ నిర్వసాధారణముగా అశుభము

ఉదయం కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులేవనకూ. క్రీడారంగ సంబంధ విషయములకూ గృహ వసతియందు మార్పులకూ, బంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకు సంగీత, నాటక, చలనచిత్రరంగ సంబంధ విషయములకు, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులేవనకూ, బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపార రంగం;- వెండి బంగారములు సొత్తులు, చేర్లు ధర తగ్గును నూనెలు నూనెగింజలు, వస్త్ర, ధాన్యవార యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

శుక్రవారం, 13 ఆగస్టు 1971

వ్యవసాయ రంగంలో సంక్షోభం

మన రాష్ట్రంలో అత్యధిక జనావళి జీవనానికి మూలాధారం వ్యవసాయరంగం;- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ప్రాతిపదిక;- అటువంటి రంగంలో ఇవాళ సంక్షోభం ఏర్పడింది:- అదనులో వానలు కురియక, సేద్యం పనులు నిలిచిపోయాయి;- లక్షలాది జనం ఉపాధి లేక అలమటిస్తున్నారు:- తీవ్ర సమస్య వచ్చి పడింది.

దామాషా అంచనాల ప్రకారం, సాలీనా 160 లక్షల ఎకరాలలో సేద్యం జరుగుతుందట;- అటువంటిది యీ రుతువులో 60 లక్షల ఎకరాలలో మాత్రమే నాట్లు వేశారట;- ఆ విషయాన్ని తెలియచేస్తూ జిల్లా కలెక్టర్లు ప్రభుత్వానికి నివేదిక పంపించారు:- అనగా నగానికి నగం పొలాలు నీరులేక బీడు వేస్తున్నాయి

ఏదో విధాన నాట్లు వేసిన పొలాలకు మాత్రం నీటి సరఫరా జరుగుతుందనే హామీ లేదు:- ఇరిగేషన్ కాలువలు నీరు అందించలేవు;- చెరువులు ఎండిపోయాయి:- బావులు నెట్టతో వ్యవసాయం జరిగేచోట్ల బావులలో నీరు ఖర్చయాక రైతులు యింకా బాధపడతారు:- మొదటి పెట్టుబడికే, మోసం వస్తుంది:- హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నాట్లు పూర్తి ఐనా, కొన్ని చోట్ల మొక్కలకు తెగుళ్ల ప్రారంభమైనాయని కొందరు రైతులంటున్నారు.

పశుగ్రాసం కొరవడింది:- అడవులలో పశువులమేత రుసుము లేకుండా అనుమతించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

అవసర ప్రాంతాలలో సరస ధరకు బియ్యం విక్రయించే దుకాణాలు నెలకొల్పాలని కలక్టర్లను ప్రభుత్వం ఆదేశించిందట.

సహాయక కార్యక్రమాల నిమిత్తం ఒక్కొక్క జిల్లాకు ప్రస్తుతం 8 లక్షల రూపాయిలు ప్రభుత్వం మంజూరు చేసిందని వార్త.

రాష్ట్రంలో 21 జిల్లాలున్నాయి;- తాలూకాలు 195;- ప్రభుత్వంవారి అంకెల ప్రకారం జనావాసగ్రామాలు 27084;- జనం లేని గ్రామాలు 1913 ఉన్నాయంటున్నారు;- ఎవరూ నివసించని ప్రదేశాలను కూడా "గ్రామాలు" అని వ్యవహరించడానికి బహుశా "బ్యూరోక్రెసి" అవసరాలేవో ఉన్నాయని భావించాలి:- విచ్ఛిన్న విభజన అటుంచి, నేటి కరువు పరిస్థితిలో, జిల్లాకు 8 లక్షల రూపాయిల సహాయం కేవలం లాంఛనప్రాయం:- జిల్లాలో ఒక తాలూకా బాధానివారణకు సైతం చాలదు;- కనీసం జిల్లాకు కోటి రూపాయిలైనా అవశ్యం కావాలి.

ఇంకొక ముఖ్యాంశాన్ని ఉపేక్షించరాదు;- ఆలస్యం జరిగిన కొలదీ ఖర్చులు పెరుగుతాయి.

ధనాభావంతో ప్రభుత్వం బాధపడుతున్నది;- రిజర్వుబ్యాంకు "ఓవర్ డ్రాఫ్టు" ప్రస్తుతం 13కోట్ల రూపాయిల వరకూ ఉందని ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి మొన్న తెలియచేశారు;- త్వరలో యింకా పెరుగుతుంది;- శిస్తు వసూళ్ళు నిలిచిపోతాయి;- అక్కడితో ఆగదు;- ఉపాధి లేని గ్రామీణుల సంఖ్య హెచ్చితే, అత్యధికజనం చేతిలో పైసాలేక అలమటిస్తే, ఆ మేరకు వరిసరవట్టణ ప్రాంతాలలో వర్తక వ్యాపారాలు మందగిస్తాయి:- జంట నగరాలనూ, పెద్దపట్నాలనూ, మినహాయించినా, డబ్బు చేతులు మారుతూంటేగాని ఆర్థికరంగ ఆరోగ్యం నిలకడగా ఉండదు;- చలామణీ దిగజారుతున్నకొలదీ జీవనావసర వస్తువుల ధరలు పెరుగుతాయి;- పూర్వకాలంనాటి ఆర్థికసూత్రాలకు "లిమిటేషను" వచ్చేసింది;- వాటిననుసరించి ఆర్థిక రంగం ప్రవర్తించడం లేదు:- ధరల "కండబలం" నికరాదాయ వర్గాలవారిని ఇంకా నీరసింపచేస్తుంది:- మార్కెటు కట కట లాడితే ప్రభుత్వాదాయంకూడా తరుగుతుంది.

ప్రభుత్వం అమలువరిచే సహాయ కార్యక్రమాలు వ్యవసాయోత్పత్తిని పెంచలేవు;- ఉపాధికల్పనకు మాత్రమే తోడ్పడుతాయి;- పరోక్షంగా వీనమంత దోహదం జరిగినా, ఎందుకూ కొరగాదు;- ఐతే, దీర్ఘకాలిక ప్రయోజనాలను సాధించే రీతిలో పథకాలను రూపొందించాలి.

ఇలాంటి ఆపద సమయంలో కేంద్ర సహాయమొక్కటే శరణ్యము:- కేంద్రం కనీసం 10 కోట్ల రూపాయిలిచ్చి తక్షణం ఆదుకోవాలని రాష్ట్రప్రభుత్వం కోరింది;- కేంద్రానికి అదొక పెద్ద మొత్తం కాదు:- తటపటాయించవలసిన అవసరంలేదు;- అవతల బాంగ్లా కాందిశీకుల కోసం కేంద్రం వందలకోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్నది;- కరువుబాధితులను ఉపేక్షించడం తగదు;- ఈ సమయంలో రాష్ట్ర ప్రజలకు చాలా సంఘటనలు జ్ఞాపకం వస్తున్నాయి.

నాగార్జునసాగర్ నిర్మాణంవిషయంలో అడుగడుగునా కేంద్రం ప్రదర్శించిన పిసినారితనం మరపురానిది;- ఎన్నడో పూర్తి కావలసిన నిర్మాణం నేటికీ కుంటినడక నడుస్తున్నది;- పోచంపాడు విషయంలో కూడా కేంద్రం మనకు అన్యాయం చేసింది:- అడుగడుగునా పోరాడితేనేగాని న్యాయంగా రావలసిన సహాయంలో సగమైనా ఎన్నడూ రాలేదు.

అదే విధి వైపరీత్యం;- ఇవాళ బాంగ్లా కాందిశీకుల సమస్య వచ్చి పడేసరికి కేంద్రం వందలకోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్నది;- అది రాజకీయ వ్యయం;- ధారాళంగా జరుగుతున్నది;- మన ప్రాజెక్టులకూ, పరిశ్రమల అభివృద్ధికి అందులో ఐదు శాతం లోగడ మంజూరు చేసియుంటే, మన రాష్ట్ర ఆర్థికరంగం ఎన్నో రెట్లు వికసించి కళకళలాడేది;- జాతీయార్థికవ్యవస్థకుఇతోధికబలం చేకూర్చేది:- ఇవాళకూడా, కనీసం 30 కోట్ల రూపాయిలు కేంద్రం నుండి లభిస్తే రాష్ట్రప్రభుత్వానికి ఆర్థిక బాధలుండవు;- తన సమస్యలను తానే పరిష్కరించుకుని. ముందడుగు వేస్తుంది.

కాల విలంబనం లేకుండా కేంద్రం సహాయం చేయడం అవసరం:- దక్షిణ భారత ధాన్యాగారానికి యిక్కట్లు రాకుండా ముందుగానే జాగ్రత్త పడాలి;- వరి సేద్యం కిట్టుబాటుగా లేదనే నిరాశ కోస్తాజిల్లాలలో కొంతకాలం నుండి ఎక్కువవుతున్నది:- నేడది తెలంగాణా జిల్లాలకు ప్రాకింది:- ఎన్నో వనరులూ, ముడి పదార్థాలూ. సమృద్ధిగా ఉన్నా. పారిశ్రామికాభివృద్ధికి మనం నోచుకోలేదు:- మూలాధారమైన వ్యవసాయరంగం మూడు సంవత్సరాల నుండి దెబ్బతింటున్నది:- మోతుబరి రైతులు కేవలం కరెన్సీ నోట్లకు ఆశపడి బియ్యం నిల్వలను అక్రమంగా ఎగుమతి చేస్తున్నారు:- దాచేస్తున్నారు;- సమస్య గనుక భీకర రూపం దాల్చితే బ్లాక్‌మార్కెట్ కరెన్సీ వాళ్ళను రక్షించకపోగా, ప్రజల ఆనందృప్తి తీవ్రస్థాయికి వచ్చి రాజకీయసమస్యలు తెచ్చిపెడుతుంది - పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి ఆర్థికరంగాన్ని చక్కబరిచే చర్యలన్నింటినీ తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడరాదు.

గృహనిర్మాణానికై హరిజనులకు సహాయం

నాగర్‌కర్నూల్ సమితిలో రుణాల మంజూరు

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 12

నాగర్‌కర్నూల్ పంచాయతి సమితికి చెందిన ఏడవస్థాయీసంఘ సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ బి. అంగిరెడ్డి అధ్యక్షతన జరిగింది

ఆదిరాల, అడివి మల్కాపూర్ గట్టునెల్లికుదురు, గోపాలపేట, తూడుకుర్తి మొదలైన గ్రామాలకు చెందిన 100 మంది హరిజనులకు గృహ నిర్మాణానికై రుణాలు మంజూరు చేసారు

గౌతంపల్లి, గోపాలపేట, రావిపాకుల తల్కపల్లి గడ్డంపల్లి మొదలైన గ్రామాలలో ఇళ్ళస్థలాలు సేకరించడానికై తీర్మానం ఆమోదించారు

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో సాధించిన ప్రగతిని బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ ఎమ్. కాటిమ్‌సమాజివివరించారు

సుభాస్‌నగర్ స్కూలుకు స్వంత భవనం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ ఆగస్టు 12

సిరిసిల్లలోని సుభాస్‌నగర్ ప్రాథమిక పాఠశాల భవనానికి పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ వి వెంకటరెడ్డి ఇటీవల శంకుస్థాపన చేసారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి గ్రామసర్పంచ్ శ్రీ రుద్ర శంకరయ్య అధ్యక్షత వహించారు

సుభాస్‌నగర్‌లో విధి దీపాలు ఏర్పాటు చేయవలసిందిగా సిరిసిల్లచేనేతసహకార సంఘం కార్యదర్శి శ్రీ కొండా శంకరయ్య తమ ప్రసంగంలో విజ్ఞప్తి చేసారు

సమితిలోని అన్నిపాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించడం తమ ఆశయమనీ సుభాష్‌నగర్ పాఠశాలకు తన శక్తికొలది సహాయం చేయగలననీ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి హామీఇచ్చారు

సిరిసిల్ల పట్టణంలో అవసరమైన అన్ని చోట్ల విధి దీపాలు ఏర్పాటు చేయగలమనీ సుభాష్‌నగర్‌కు కూడా విద్యుత్ శక్తి నిచ్చి సౌకర్యం కల్పించగలమనీ అధ్యక్షోపన్యాసంలో శ్రీ రుద్ర శంకరయ్య తెలియచేసారు

శ్రీయుతులు పులిగొండ నారాయణ ఎమ్ బుచ్చిరెడ్డి వేముల వెంకటనర్సయ్య ప్రభృతులు ప్రసంగించారు.

పెద్ద అడిశర పల్లిలో అగ్నిప్రమాదం

దేవరకొండ, ఆగస్టు 12

దేవరకొండ పంచాయతిసమితికి చెందిన పెద్ద అడిశర్లపల్లి గ్రామంలోని మంగళ తాండాలో గత శని ఆదివారాలలో అగ్నిప్రమాదం సంభవించింది 95 గుడిసెలు దగ్ధమైనాయి ఇవికాకదేశాయంగా ఉన్న ఒక గుడిసెలోపాటు పాఠశాలను నిర్వహిస్తున్న మరో గుడిసెలోపాటు పాఠశాల ఫర్నిచర్‌కూడా ఈ ప్రమాదానికి గురి అయినాయి వ్యవసాయ పశువులు, పాడి ఆవులు, గొర్రెలు అగ్ని ప్రమాదంలో మరణించాయి దాదాపు 5 వేల రూపాయల ఆస్తినష్టం కలిగింది

గ్రామసర్పంచ్ శ్రీ టి. రామచంద్రరెడ్డి బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ గణపతి ప్రమాదస్థలాన్ని సందర్శించారు.

జోగిపేట తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

జోగిపేట, ఆగస్టు 12

జోగిపేట తాలూకాలో ఈ సంవత్సరం వర్షాలు లేక పశువులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు వర్షాకాలం ప్రారంభములో ఒకటి రెండు వర్షాలు పడడంవల్ల పునాస వితనాలు అభితుకాలు చల్లారు తిరిగి వర్షాలు కొంతగాలేనందున పునాస వంటలు, అభితుకాలు పూర్తిగా ఎండిపోయాయి చెరువులలో నీరులేక పశువులకు బావినీరుతోడి పోయవలసివస్తున్నది పశువులకు మేత దొరకడంలేదు

జోగిపేట తాలూకా కరువు ప్రాంతంగా ప్రకటించి ప్రజాసౌకర్యానికై నత్వర ఏర్పాట్లుచేయాలని ప్రభుత్వానికి గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అనావృష్టి దృష్ట్యా ఆహార ధాన్యాల ఎగుమతులపైనిషేధం

విధానసభలో సివిల్ సరఫరాశాఖ మంత్రి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 12 (యు ఎన్.ఐ)

రాష్ట్రంలో తీవ్ర అనావృష్టి పరిస్థితులు ఏర్పడినందువల్ల రాష్ట్రం నుండి మిగతా ధాన్యం ఎగుమతులను ప్రభుత్వం నిషేధించినది

సివిల్ సరఫరాశాఖ మంత్రి ఎ సంజీవ రెడ్డి నేడు విధాన సభలో ఈ సమాచారాన్ని తెలిపారు బియ్యం విషయంలో కూడా ఇదే నిషేధం అమలులో ఉన్నదని ఆయన అన్నారు

రేపు ఢిల్లీలో కేంద్ర నాయకులతో చర్చలు జరుపనున్న ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి రాష్ట్రానికి జొన్నలను రవాణా చేయమని కేంద్రాన్ని కోరగలరని కేంద్రం ఈ వరకే వలసినంతగా గోధుమను జొన్నలను రాష్ట్రానికి సరఫరా చేసేవిషయమై హామీఇచ్చినదని శ్రీసంజీవ రెడ్డి తెలిపారు

'పాక్ నియంతకు హెచ్చరిక'

డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక వ్యాఖ్యానం

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (యు ఎన్ ఐ)

తూర్పు బెంగాల్ గెరిల్లాలకు సహాయం చేయడంలోను అయుధాలు సరఫరా చేయడంలోను, భారత సోవియట్ ఒప్పందం ఇండియాకు పరిరక్షణ స్వేచ్ఛ నిస్తుందని డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక వ్రాసినట్టు బి బి సి రేడియో ప్రసారం చేసినది

సరిహద్దులలో గల గెరిల్లా స్థావరాలపై మోండి ప్రభుత్వ అవలంబిస్తున్న పాక్ నియంత దాడి జరుపకుండా ఇది ఒక హెచ్చరిక కాగలదని కూడా ఆ పత్రిక సంపాదకీయంలో పేర్కొన్నది

ధూల్‌పేటలో దొంగ సారాయి స్వాధీనం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 12

గత సోమవారం ఉదయం ఎక్సైజ్ శాఖ ప్రత్యేకదళం కింది దూల్‌పేటలోని దొంగ సారా జటిలపై దాడి జరిపి 15 మోటారు ట్యూబుల్లో దాచిఉంచిన 996 లిటర్ల నాటుసారాయిని ఇటీలో కాగబెట్టటానికై పులియబెట్టిన 3 వేల లీటర్ల సారాయిద్రవాన్ని స్వాధీనంచేసుకున్నారు.

దొంగసారాయిని ఇతర ప్రాంతాలకు రవాణాచేసిన నేరంపై లోయిగూడ నివాసి నరసింహ అనేవ్యక్తికి మోటారు ట్యూబులలో దొంగ సారాయి దాచిన నేరంపై పాహిమియా అనేవ్యక్తికి నగర రవ మేజిస్ట్రేటు రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు.

సైబీరియాలో రష్యా విమానం కూలిపోగా 97 మంది మృతి

మాస్కో, ఆగస్టు 12 (యు పి ఐ.)

ఒడెస్సానుండి వాడి వొసోకోకు నిన్న వెళ్ళుతున్న సోవియట్ జెట్ విమానం సైబీరియాలోని ఇర్కుట్స్క్ విమానాశ్రయంవద్ద కూలిపోయింది

అందులో ఉన్న 97 ప్రయాణీకులు విమానం సిబ్బంది అందరికందరూ మరణించారు.

చంద్రవాగు, చిట్టివాగు ప్రాజెక్టుల తనిఖీ

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ ఆగస్టు 12

సిరిసిల్ల పంచాయతి సమితిలోని చంద్రవాగు, చిట్టివాగు ప్రాజెక్టులను ఇటీవల కరీంనగర్ జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్. వి. బ్రహ్మణ్యన్ సందర్శించారు.

జగిత్యాల సబ్ కలెక్టర్ శ్రీ లలిత్ మోహన్, సిరిసిల్ల తహసీల్దార్ శ్రీ సి. సుదర్శనరావు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి, బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ జి. రామచంద్రరావు ప్రభృతులు కలెక్టర్ వెంట ఉన్నారు

ఈ తాలూకాలో వర్షాలు లేనందున చంద్రవాగు ప్రాజెక్టు పరిధిలో 30 ఎకరాల వరకు మాత్రమే ఈసారి సాగుబాటు జరిగింది. చిట్టివాగు ప్రాజెక్టు దిగువన గల గ్రామాలలో కూడా వర్షాభావంవల్ల కేవలం ఎకరాలు మాత్రమే సాగుబడి అయినాయి

తాలూకాలోని ప్రామ పరిస్థితులకు తలెత్తిన విచారం ప్రకటిస్తూ తక్కువ వ్యవధిలో ఎండిపోవటంలను, కృష్ణాప్రవృత్తి మొదలైన వాటిని పరిరక్షించడానికై రైతులను ప్రోత్సహించవలసినదిగా సమితి అధికారులకు సూచించారు

పట్నాయక్ పాణాలు కాపాడాలని రాష్ట్రపతికి ఎమ్. పి. ల పిటిషన్

న్యూఢిల్లీ, ఆగస్టు 10 (యు.ఎన్.ఐ; పి టి ఐ.)

వర్కలిలో నాయకుడు నాగభూషణ పట్నాయక్ ప్రాణాలు కాపాడవలసినదని కోరుతూ 85మందికిపైగా పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి వి వి గిరికి నిన్న ఒక పిటిషన్ సమర్పించారు

శ్రీ పట్నాయక్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మరణశిక్ష విధించిన విషయం పాఠకులకు విదితమే

తమ కుమారుని ప్రాణాలు కాపాడవలసినదని కోరుతూ పట్నాయక్ తల్లి తండ్రులు పంపిన పిటిషన్‌నుకూడా పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతికి సమర్పించారు

సానుభూతితో ఈ విషయాన్ని పరిశీలించగలనని పార్లమెంటు సభ్యులకు రాష్ట్రపతి హామీ ఇచ్చారు

నగరంలో గోకులాష్టమి వేడుకలు

సికిందరాబాద్‌లోని గెయిని బజార్ ధర్మశాలలో ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 12 గంటలనుండి రాత్రి 12గంటల వరకు హైదరాబాద్ జిల్లా యాదవ మహాసభ ఆధ్వర్యాన గోకులాష్టమి ఉత్సవం జరుగుతుంది

ఉత్సవ సందర్భంగా శ్రీయుతులు దిలావర్ల వేంకటావధాని, రామనిరంజన్ పాండే, ఖండవల్లి లక్ష్మీరంజనం. మిస్ బిరోజిని రాగయాని ప్రభృతులు ప్రసంగిస్తారు.

జర్నలిజంలో ఉన్నత విలువలు పెంచిన ఖాసా

జయంత్యుత్సవ సభలో ప్రముఖుల అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 12

వ్యక్తిగత స్వాతంత్ర్యానికి మన జాతి కట్టుబడి ఉన్నదనీ అయితే ఈ స్వాతంత్ర్యాన్ని ఉపయోగించుకొని కొందరు మతతత్వ ధోరణులను, ఫాసిస్టు ధోరణులను పోత్సహించే వక్రంలో ప్రభుత్వం చూసూ కూర్చుందరనీ ముఖ్యమంత్రి నేడిక్కడ వక్కటించారు

ప్రఖ్యాత జర్నలిస్టు శ్రీ ఖాసా సుబ్బారావు 75వ జయంత్యుత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి పంపించిన సందేశం వ్యాసంలో ఆయన పేర్కొంగా తెలియజేసారు ఢిల్లీకి వెళ్ళిన కారణంగా ముఖ్యమంత్రి స్వయంగా ఈఉత్సవాలకు హాజరు కాలేక పోయారు

ఈసందర్భంలో వెలువరించిన సావనీరును డాక్టరు సి డి దేశ్‌ముఖ్ విడుదల చేసారు ముఖ్యమంత్రి వ్యాసంగ వ్యాసాన్ని సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ పి రామణరావు చదివారు

జర్నలిజమ్‌లో అత్యంత ఉన్నతమైన విలువలను శ్రీ ఖాసా ని పెట్టారనీ, ఆయన దేనికీ జంకే వారు కాకుండిరనీ శ్రీ ఖాసాతో తనకున్న పరిచయాన్ని గుర్తుచేసుకుంటూ శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అన్నారు

శ్రీ ఖాసా ప్రతిభను గురించి చెపుతూ ఆయన ఆలోచనలను చక్కగా కార్యరూపంలో పెట్టివారనీ. ఆలోచన కార్యరూపంలో పెట్టినప్పుడు ఒకే వ్యక్తికి ఉపద్రవం అవురూపమని ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ గోరాశాస్త్రి అన్నారు

శ్రీ ఖాసా గొప్ప జర్నలిస్టని శ్రీ డి. ఆంజనేయులు అన్నారు

ఖాసా స్మారకహోదాను నిర్మించేందుకు నిధుల సేకరించే పథకాన్ని ఉన్నట్టు జయంత్యుత్సవ కమిటీ చైర్మన్ శ్రీ జి వి కె మూర్తి తెలియజేసారు

శ్రీమతి దురాబాయి దేశ్‌ముఖ్ స్మారక జర్నలిజంశాఖ అధిపతి శ్రీ అక్షీ రుద్దీన్ అహమద్ పత్రికల ప్రసంగించారు కార్యదర్శి శ్రీ పి. శేషాద్రి వందన సమర్పణ చేసారు

ముజీబ్‌నుహతమార్చితే పాకిస్తాన్ అంతు చూస్తాం

నజుల్ ఇస్లాం హెచ్చరిక

న్యూఢిల్లీ ఆగస్టు 12 (యు ఎన్.ఐ)

బంగ్లాదేశ్ షేక్‌ముజీబుర్ రహమాన్‌ను హతమార్చడానికి యాహ్యాఖాన్ ప్రయత్నిస్తే యుద్ధరంగంలో ప్రతీకారం తీర్చుకోగలమని, ముజీబ్‌కు ప్రాణహాని జరగదమంటే పాకిస్తాన్ అంతమొందడమేనని బంగ్లాదేశ్ తాత్కాలికాధ్యక్షుడు నజుల్ ఇస్లామ్ హెచ్చరించారు

సైనిక కోర్టులో ముజీబ్‌పై సాగినున్న నామమాత్రపు విచారణ అయన ఒక్కరికే సంబంధించిందికాదనీ పీడున్నర కోట్ల స్వతంత్ర బంగ్లాదేశ్ ప్రజలకు సంబంధించిందనీ అయన స్పష్టపరచారు

విజయవాడలో శాంతి భద్రతల దుస్థితిపై సభ్యుల ఆందోళన

విచారణసంఘ నియామకావకాశాల పరిశీలనకై కౌన్సిల్ చైర్మన్ హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 12

విజయవాడలో శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా దెబ్బతినిపోయినట్టు సభ్యులు పదే పదే చేసున్న ఆరోపణల దృష్ట్యా ముఖ్యమంత్రితోను, ప్రతిపక్ష నాయకులతోను సంప్రతించి సభ్యులతో ఒక విచారణ సంఘాన్ని నియమించే అవకాశాలు పరిశీలించగలనని విధానపరిషత్తు అధ్యక్షులు శ్రీ పి రంగారెడ్డి నిన్న ప్రకటించారు

శ్రీ వై వి కృష్ణారావు తెచ్చిన సావధాన తీర్మానానికి హోంమంత్రి శ్రీ జె వెంగళరావు సమాధానం చెప్పినమీదట పరిషదధ్యక్షులు పై ప్రకటన చేశారు

గత జూలై 28న శ్రీయుతులు పి వెంకటేశ్వరరావు షేక్‌బాబు ఇ అరిసిరెడ్డి ఇంకా కొందరిని అరెస్టుచేసి వారిని మేజిస్ట్రేట్ సమక్షంలో హాజరు పరచకుండా అర్థరాత్రి నిర్బంధంలోఉంచారని హోంమంత్రి దృష్టికి తీసుకురావడానికి శ్రీ వై విశ్వేశ్వరరావు సావధాన తీర్మానం ప్రవేశపెట్టారు

టాక్సీ వర్కర్ల యూనియన్ వ్యవహారాలగురించి రెండువర్గాలమధ్య తగాదాతో ఘర్షణ ప్రారంభమైనదని కొన్ని నేరాలు జరిగాయనీ. నిందితులను మే జి స్ట్రే టు ముందు హాజరు పరచారని, శ్రీం వెంకటరినీ నిర్బంధంలోకి తీసుకోలేదని మంత్రి చెప్పారు.

అక్రమ నిర్బంధం, వేధింపు మొదలైన ఆరోపణలు నిజంకావని ఆయన అన్నారు.

విధాన పరిషత్తునుండి ప్రతిపక్షసభ్యులవాకౌట్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 12

అత్యవసర సర్వీసుల నిర్వహణబిల్లుకు నిరసనగా నేడు విధాన పరిషత్తులో తెలంగాణా ప్రజాసమితి సభ్యులు మినహా ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు

ప్రథమ పఠనం కోసం బిల్లును పరిపాదించడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి లేవగానే శ్రీ వి. వి రామారావు లేచి ఈ బిల్లుద్వారా ఉద్యోగులు సంఘాలను స్థాపించుకునేహక్కును హరిస్తున్నారని, కార్మిక సంఘాల కార్యకలాపాలను కాలరాస్తున్నారని ఆరోపించారు

బిల్లు అప్రజాస్వామికమూ అరిష్టదాయకమూ అయినందున ప్రతిపక్ష సభ్యులు దర్నాలలో భాగస్వాములు కాజాలరనీ ప్రతిపక్ష సభ్యులందరూ బయటికి వెళ్ళిపోయారు తెలంగాణా ప్రజాసమితి సభ్యుల ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ డి సుబ్రహ్మణ్యం మాత్రం వాకౌట్‌లో పాల్గొనలేదు.

అతర్వాత సభ ఈబిల్లుతోపాటు,మూసివేయబడుతున్న మిల్లు స్వాధీనానికి సంబంధించిన బిలును పురపాలక సంఘాల రెండవ సవరణబిల్లునుకూడా ఆమోదించినది

ఈ బిలుల ప్రకారం పారిశ్రామిక వివాదాల చట్టంకానీ స్థాండిగ్ ఆర్డర్స్‌కానీ వర్తించనందువల్ల కార్మికుల హక్కులకు భంగం వాటిల్లగలదని చర్చలో సభ్యుల అభిప్రాయపడ్డారు

రాష్ట్రంలో పథకాలకు 169 లక్షలు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ ఆగస్టు 12

ఆంధ్ర ప్రదేశ్‌కు ఎకాకీకా సంఘం 1971-72 సంవత్సరానికోటి 69 లక్షల రూపాయలను కేటాయించిందని శ్రీ గంగారెడ్డికి పనుల గృహనిర్మాణాల శాఖ సహాయమంత్రి శ్రీ ఐ కె. గుజ్రాల్ నిన్న తెలియజేశారు.

కరువు పరిస్థితిపై సభ్యుల ఆందోళన

(1వ పేజీ తరువాయి)

జరుగుతున్నట్టు వార్తలు వస్తున్నాయనీ. ప్రభుత్వం తక్షణమే సహాయతా చర్యలను ప్రారంభించాలని ఆయన కోరారు

కొన్ని సంవత్సరాల క్రితమే రూపొందించిన కౌలుదారీ చట్టాన్ని ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతంలో అమలు పరచడంలేదని భూసంస్కరణలను త్వరలో అమలు పరచాలని జమాబందీ విధానాన్ని చక్కదిద్దేయాలని ఆయన కోరారు మాలె వెంకటనారాయణ (అధికార కాంగ్రెస్) ఇవ్వనివారికి నిబంధనలను వెనుక కాలపు గుణంగా మార్చాలని భూస్వాముల స్వాధీనం చేయడాన్ని సవరించాలని ఇద్దరుపై అమ్మకం పన్ను రద్దుచేయాలని కోరారు.

జి మహేశ్వరిబాయి (రవట్లపల్లి) వాటుసారా ఉత్పత్తి కుటీర పరిశ్రమగా మారినదని ప్రభుత్వం హైదరాబాద్ కామారెడ్డిలో ఏర్పరచిన డిస్టిలరీకు లైసెన్సులను తీసుకొనలేదని అందుచే ఎక్సైజు చట్టం నిబంధనలలో మార్పులు చేయవలసిన ఆవశ్యకత కలదని ఆమె అన్నారు. ఎ భాస్కరరావు (అధికార కాంగ్రెస్) భూస్వాముల నుండి స్వాధీనం చేసుకొనే మిగులు భూములను త్వరలో ప్రభుత్వం భూములు లేనివారికి పంచాలని కోరారు పట్టణాలలోని ప్రభుత్వ భూములను గుడిసెలవారికి ఇవ్వాలని ఆయన సూచించారు.

కె వరాకరరావు (అధికార కాంగ్రెస్) రెవిన్యూబోర్డు రెడ్ టేపులనికి కేంద్రమని వర్ణించారు

ఎం బి వరాంకుశం (అధికార కాంగ్రెస్) దుర్భిక్ష ప్రాంతాలలో వెంటనే పౌరధాన్యం దుకాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు కాజా రామనాథం (అధికార కాంగ్రెస్) ప్రభుత్వ ఆహార ధాన్యాల వ్యాపార సంస్థ నిర్వహణ ఖర్చులు అధికమని అన్నారు

సి కిష్టయ్య (అధికార కాంగ్రెస్) జమాబందీ విధానాన్ని రద్దు చేయాలని కోరారు

పి శేషావతారం (కమ్యూనిస్టు) కాటక నివారణ చర్యలను త్వరితంగా ప్రారంభించాలని కోరారు

బి సుబ్బారావు (అధికార కాంగ్రెస్) తూర్పుగోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతం ప్రజల ఇబ్బందులను వివరించారు.

సి వి కె రావు (ఇండిపెండెంట్) పదిరూపాయలు అంతకు తక్కువ శిస్తుకల మెట్ట భూములకు శిస్తులెల్లింపునుండి ఇచ్చిన మినహాయింపు రాజకీయపు ఎత్తుగడగా వ్యాఖ్యానించారు సహాయతా పనులకై ప్రత్యేకించిన నిధులను రాజకీయ అవసరాలకై ఉపయోగించుకుంటున్నారని ఆయన అన్నారు

సి హెచ్. వెంకటరావు (అధికార కాంగ్రెస్) సహాయతా కార్యక్రమాలకై కేటాయించిన రెండు కోటి రూపాయలు చాలవని అన్నారు.

ఎస్ వెమయ్య (కమ్యూ) ఇసుకనిబంధన పనులకింద పూర్తి అయినవి పనులను చేపట్టాలని, ఆహార ధాన్యాల ధరలు పెరగకుండా నిరోధించాలని కోరారు రెవిన్యూబోర్డును, రెవిన్యూ డివిజనల్ అధికారుల పదవులను రద్దుచేయాలని ఆయన సూచించారు.

డి కొండలరావు (అధికార కాంగ్రెస్) ఏజెన్సీ ప్రాంతాలలో రైతులనుండి ప్రభుత్వ రుణాల సేకరణను తాయిదా చేయాలన్నారు

జి వెంకటసుబ్బయ్య (అధికార కాంగ్రెస్) జమాబందీ విధానాన్ని కొనసా

సహాయచర్యలఅమలుకు నెలాఖరుకల్లా బంగ్లాకు సమితి బృందం చేరిక

ఉథాంట్ ప్రకటన: విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (యు ఎన్ ఐ)

తూర్పు బెంగాల్ ప్రజలకు సహాయం అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించే నిమిత్తం 38 మంది సభ్యులతో కూడిన సమితి బృందం ఈనెలాఖరుకల్లా అక్కడకు వెళ్లగలదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఎకటించారు.

కొంతమంది సభ్యులు ఇప్పటికే ఆ ప్రాంతంచేరుకున్నారని ఆయన చెప్పారు ఆ సహాయక కార్యక్రమాల నిర్వహణకు 21 కోట్ల రూపాయలు అవసరమవుతాయి. అయితే ఇంతవరకూ ఒక కోటి 5 లక్షల రూపాయల మేర అమెరికా, బ్రిటన్‌లు మాత్రం విరాళమిచ్చాయి.

ఆ సహాయక కార్యక్రమానికి విరివిగా విరాళాలివ్వవలసినదని ఉథాంట్ మరోసారి విజ్ఞప్తి చేసారు

ఐద్రుకా కాలేజి కామర్సు, ఆర్సు విద్యార్థి సంఘం

హైదరాబాద్ ఆగస్టు 12

ఐద్రుకా కాలేజి అవరలో గత మంగళవారంనాడు కామర్సు, ఆర్సు విద్యార్థి సంఘానికి రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బి. ప్రభాకరరెడ్డి ప్రారంభోత్సవంచేసారు ముఖ్యఅతిథికి విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీవీరకుమార్ పూలమాలలు వేసారు

అంతకుముందు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె జి శ్రీనివాసన్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ మహేందర్ ముఖ్యఅతిథికి స్వాగతం చెప్పారు.

విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ హరి క్వార్‌సింగ్ సంఘ కార్యక్రమాలను వివరించారు

అధ్యక్షోపన్యాసంలో శ్రీ ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వోద్యోగాలకై ప్రాకులాడవద్దనీ, దేశసమస్యలు పరిష్కారానికై కృషి చేయాలనీ సలహా చెప్పారు.

సమావేశానంతరం "నాటకము" అనే ఏకాంక నాటకం ప్రదర్శించారు, శ్రీ శశి భూషణ్ దర్శకత్వం వహించారు. విద్యార్థులు లలిత సంగీతం వినిపించారు

శ్రీ గోవింద్ నారాయణ్‌రావ్ వందన సమర్పణ చేసారు.

రోజర్స్ వ్యాఖ్య

న్యూఢిల్లీ ఆగస్టు 10 (యు ఎన్ ఐ)

భారత- సోవియట్ మైత్రీ ఒప్పందం నత్సు యోజనలు సాధించగలదనే ఆశ స్తున్నానని అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి విలియంరోజర్స్ ఆశాభావం వ్యక్తపరిచారు

న్యూయార్క్‌లో ఒక విలేకరి ప్రశ్నకు ఆయన ఇలా సమాధానం చెప్పారని "టాయిస్‌ఆఫ్ అమెరికా" ప్రసారం చేసినది

పవిత్రమైన
శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున
హృదయపూర్వక
శుభాకాంక్షలు

ఫ్యాషన్స్ (ఉప్పల్)
ఎలక్ట్రిక్ స్టోర్స్

(A.A.)

15-8-1971 ఆదివారం
ఉదయం 11-00 గంటలకు
ఆఖరు వేలం

గగన్‌మహల్‌లోమున్సిపల్ మార్కెట్ వెనుక, హిమాయత్‌నగర్ సమీపమున లేబెట్ మంజూరయిన 2 ప్లాట్లు వైశాల్యం 489 చ.గ. 568 చ. గజములు

ఎస్టేట్ (సేల్స్) కార్పొరేషన్
రిజిస్టర్డ్
మ్యూజియం రోడ్ లాడ్జిలవల
మొజంజాహి మార్కెట్,
ఫోన్. 51891

(Khan & Sons)

సేల్స్‌మన్ కావలెను

హైదరాబాద్, నికిందరాబాద్ జిల్లాలకు మంచి అనుభవం గల సేల్స్‌మన్ కావలెను. మంచి జీతం, దరఖాస్తులతో సంప్రదించండి:

రాజ్ ఏజెన్సీస్
(ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్లు)
గుల్జార్‌హౌస్ హైదరాబాద్-2

(Khan & Sons)

పౌద్దుటూరులో అనేకవేల డైనమెటు పోలీసుల స్వాధీనం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 12

మనదేశంలోనే తయారైన కొన్నివేల డైనమెట్లు, డెటోనేటర్లు కడప జిల్లాలోని పొద్దుటూరులో పట్టుబడ్డాయి

శ్రీ మారాల వీరారెడ్డి అనే వ్యక్తి ఇంటిలో నుండి పోలీసులు వీటిని స్వాధీనపరచుకున్నారనీ ప్రేలుడు పదార్థాలచట్టంకింద కేసునమోదు చేశారని హోంమంత్రి శ్రీ శ్రీ జె వెంగళరావు శ్రీ రోశయ్య ప్రశ్నకు జవాబు చెప్పారు

పాక్ సర్దుబాటు అమెరికా అసంతృప్తి

వాషింగ్టన్, ఆగస్టు 12 (రాయిటర్)

తూర్పు బెంగాల్‌లో సెనేటర్ ఎడ్వర్డ్ కెన్నెడీ పర్యటనకు పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపట్ల అమెరికా విదేశాంగ శాఖ అసంతృప్తి ప్రకటించినది

రామన్నపేట సమితిలో 14 కుట్టుకేంద్రాలు

రామన్నపేట, ఆగస్టు 12

నల్లగొండజిల్లా రామన్నపేట పంచాయతీ సమితికి చెందిన నాలుగవ స్థాయి సంఘ సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ జి అనంతరెడ్డి అధ్యక్షతన జరిగింది

బ్లాక్ పాంతంలోని నీర్నెముల, రామన్నపేట, తుమ్మలగూడ, యెల్లంకి నేలపట్ల, లష్మాపూర్, ఎస్ లింగోటం ఆరూర్, సంగం, పెద్దకొండూరు, లక్కారం మనిసంపుల చౌటుప్పల్, నుంకనపల్లి మొదలైన 14 గ్రామాలలోని మహిళా మండలులలో కుట్టు కేంద్రాలను ప్రారంభించాలని సమావేశంలో తీర్మానం ఆమోదించారు

పంజాబ్ మాజీమంత్రులపై అవినీతి ఆరోపణలు

రుజువైనట్టు వెల్లడి

చండీగఢ్, ఆగస్టు 12 (యు ఎన్ ఐ)

బాదల్ మంత్రివర్గంలోని కొందరు సభ్యులపైన అవినీతి ఆశ్రితపక్షపాతానికి సంబంధించిన ఆరోపణలు వచ్చాయనీ నూటిగా రుజువైనట్టు పంజాబ్ నేడు వెలువరించిన పారదర్శక విచారణలో వ్యక్తమైనది

ఈ సమాచారాన్ని నిన్న పత్రికా ప్రతినిధులకు గవర్నర్ డి సి పవాటె తెలియచేశారు.

సమాచారం అందజేసిన వ్యక్తుల పేర్లు కోర్టు ముందు దాచరాదు

బొంబాయి హైకోర్టు రూలింగ్

బొంబాయి, ఆగస్టు 12 (పి టి ఐ)

వర్తకుడు సమాచారం అందజేసిన వారి పేర్లను బయట పెట్టకుండా ఉండే హక్కు సంపాదకునికి ఉన్నదని బొంబాయినుండి వెలువడే "నవకాల్" పత్రిక సంపాదకుడు శ్రీ యశ్వంత్ భాదిల్కర్ పెట్టుకున్న పిటిషన్‌ను బొంబాయి హైకోర్టు తిరస్కరించింది.

కోర్టు లోను ప్రెస్ కమిషన్ ఎదుట నిర్ణయాలలో ఉన్న కేసులలో తప్ప ఇంకా విషయాలలో సమాచారాన్ని రహస్యంగా ఉంచాలని, అలా భారత పత్రికా సంపాదకుల మహాసభ రూపొందించిన ప్రవర్తన నియమాలలో ఉన్నదని ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్ పి కోత్వాల్ న్యాయమూర్తి శ్రీ వైద్య పేర్కొన్నారు

గత సంవత్సరం జూన్‌లో మిరజాదర్ కమ్యూనిస్టుపార్టీ శాసన సభ్యుడు శ్రీ కృష్ణదేశాయ్ హత్య సందర్భంలో ఒక అంశానికి సంబంధించిన సమాచారం అందజేసిన వ్యక్తుల పేరు వెలిపెరి పేర్లను బయటపెట్టకుండా ఉండే హక్కు తనకు కలదని శ్రీ భాదిల్కర్ పిటిషన్ దాఖలుచేసుకున్నారు

శ్రీ భాదిల్కర్ పెట్టుకున్న దరఖాస్తును సెషన్స్ కోర్టు కొట్టివేస్తూ తీర్పునిచ్చినందువల్ల ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసుకున్నారు

విధి నిర్వహణలో శ్రద్ధ చూపిన పోలీసులకు నగదు బహుమతులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 12

గత సంవత్సర కాలంలో నరోజినీదేవి ఆస్పత్రిలో శ్రద్ధాసక్తులతో తమ విధులను నిర్వహించిన ఇద్దరు నర్సులకూ ఒక వార్డుబాయ్‌కి ఇక్కడ జరిగిన సభలో నగదు బహుమతులు అందజేశారు

హెడ్ నర్సు టి కొయెహోలకు రాష్ట్ర వైద్యశాఖ మంత్రి నర్సు గ్రాడ్యుయేట్ వార్డుబాయ్ షహీద్ అలీలకు రోటరీ క్లబ్ బహుమతులు అందించాయి

ఈ బహుమతుల ప్రదానోత్సవానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీంఅలీ అన్సారీ నేడు ఆస్పత్రి ఆవరణలో వచ్చి పెట్టారు

నగరంలోని వైద్యుల కళాశాల ఆధ్వర్యంలో "సాధారణమైన కంటి జబ్బులు" అనే విషయమై జరిగుతున్న వైద్యశిబిరగతుల ప్రారంభోత్సవ సభకు నేడు శ్రీ ఇబ్రహీంఅలీ అన్సారీ అధ్యక్షత వహించిన సందర్భంగా ఈ బహుమతి ప్రదానం జరిగింది

ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎమ్ వి రాజగోపాల్ ఈ వైద్యశిబిరగతులకు ప్రారంభోత్సవం చేశారు.

వంచంలోని 1 కోటి 50 లక్షల మంది అంధులలో మూడవ వంతు మన దేశంలోనే ఉన్నారనీ అందునా మన రాష్ట్రంలోనే 4 లక్షల 55 వేల మంది అంధులు ఉన్నారనీ సభలోనే ప్రసంగించిన శ్రీ రాజగోపాల్ అన్నారు

బంగ్లా శరణార్థులకు సహాయం పై అమెరికా వెళ్ళగానే సిఫార్సులు

పశ్చిమబెంగాల్‌లోని శిబిరాలు సందర్శించిన కెన్నెడీ ప్రకటన

కలకత్తా ఆగస్టు 12 (పి టి ఐ)

భారతదేశం వచ్చిన 75 లక్షల మంది బంగ్లా శరణార్థుల ఇక్కట్లు తొలగించడానికి అందజేయవలసిన సహాయంగురించి స్వదేశం తిరిగివెళ్ళగానే పార్లమెంటుకు సిఫార్సు చేయగలనని అమెరికా సెనేటర్ సభ్యుడూ శరణార్థుల సహాయ వ్యవహారాల ఉపసంఘాధ్యక్షుడు అయిన ఎడ్వర్డ్ కెన్నెడీ నేడు ఇక్కడ చెప్పారు

లోగ్రగస్సులైన వేలాదిమంది మాతృమూర్తులూ, పుష్టికర ఆహారంలేని వారి పావలనూ చూసుంటేపరిస్థితిదయనీయంగా ఉన్నదని పశ్చిమ బెంగాల్ లోని శరణార్థుల శిబిరాల సందర్శనమునుగించుకుని అగర్తలా వెళ్ళేముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన పైవిధంగా చెప్పారు

ముందు నిర్ణయంలోఉన్న కార్యక్రమం ప్రకారం ఆయన నేటి ఉదయం ఢాకా వెళ్ళవలసి ఉన్నది అయితే, పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతించకపోవడంతో ఆ పర్యటనను రద్దు చేసుకోవలసి వచ్చినది

ఎంతో ఆదరణ చూపిన ప్రజలకు శిబిరాల సందర్శనకు తోడ్పడిన భారత ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞత తెలిపారు.

బంగ్లాదేశ్‌ను గురించే విషయం గురించి ఆయన అభిప్రాయం అడుగగా "దానిని గురించి నేడు మాట్లాడక పోవడమే మంచిది" అని సమాధానమిచ్చారు

షేక్ ముజిబుర్‌రహమాన్ విచారణ గురించి కూడా వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు

శ్రీకృష్ణ జయంతి

సికింద్రాబాద్ ఆగస్టు 12

ఆంధ్రప్రదేశ్ యాదవమహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 14 శనివారం శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు బూరుగు మహాదేవ హాలులో జరుపడానికి భారీయెత్తున కార్యక్రమం ఏర్పాటుచేశారు.

కార్యక్రమం ఉదయం హవనం, గోపూజ భజనలతో ప్రారంభమవుతుంది ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు ఉపన్యాసాలు జరుగుతాయి.

నగరంలో నేడు

గోకులాష్టమి సందర్భంగా సికింద్రాబాదులోని బూరుగు మహాదేవ హాలులో సాయంత్రం 6 నుండి 7-30 వరకు భగవాన్ శ్రీ సత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక భజన జరుగుతుంది

హైదరాబాద్ కాలనీలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ కృష్ణ జయంతి ప్రత్యేక అర్చనలు

* * *

సికింద్రాబాద్ ఎఫ్ సి సెంటర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాత్రి గం 10-30 నిలకు శ్రీ స్వామిదత్త యోగేశ్వరదేవ తీర్థ మహారాజ్ "శ్రీకృష్ణ భగవానుని బోధనలు ప్రవంచంలాంటి" అనే విషయంపై ప్రసంగిస్తారు

విద్యార్థి కాంగ్రెస్ ఆధ్వర్యాన వక్తృత్వ వ్యాసరచన పోటీలు

హైదరాబాద్ ఆగస్టు 12

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా నగర విద్యార్థికాంగ్రెస్ ఏర్పాటుగ చేసిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు ఉపముఖ్యమంత్రి శ్రీ జి వి నర్సింహారావు నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు

నగరకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

విద్యార్థి కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ అబ్దుల్‌రహమాన్ అతిథులకు స్వాగతం చెప్పారు. కన్వీనర్ శ్రీ జె వి జవహర్‌లాల్ వందన సమర్పణ చేసారు.

తెలుగు, హిందీ ఇంగ్లీషు ఉర్దూ భాషలలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో ఈ క్రింది వారు గెలుపొందారు

ఇంగ్లీషు:- ప్రథమ బహుమతి శ్రీ సలాహుద్దీన్‌రజీ (ఓ. యు సైన్సు కళాశాల) ద్వితీయ బహుమతి; ఎం. ఎ వహీద్ ఓ యు ఆర్ట్స్‌కాలేజీ, తృతీయ బహుమతి: విజయ భరద్వాజ (సికింద్రాబాద్ సైన్సు కళాశాల

డాక్టర్ యాదగిరిరెడ్డి, డాక్టర్ రామయ్య, శ్రీ ఎ ఎం. గోవర్ధన్ వ్యాసరచనలు నిర్దేశించగా వ్యవహరించారు

హిందీ:- ప్రథమబహుమతి ప్రకాశ్ లోయ (ఓ యు ఆర్ట్ కాలేజి) రామదు ఉపాధ్యాయ (ఓ యు లా కాలేజీ), ద్వితీయ బహుమతి ఓమారి సరోజాబైన్ (హిందీ ఆర్ట్స్ కాలేజీ శ్రీపోర్ కుమార్‌సోనీ (సికాం కాలేజీ) తృతీయ బహుమతి: కుమారి రుబీ ఖాన్ (ఓ యు ఆర్ట్స్ కాలేజీ కుమారి సునందా రెడ్డి (ఆర్ బి వి ఆర్. ఆర్ కాలేజీ).

డాక్టర్ కృష్ణదత్త డాక్టర్ రాజకిషోర్ పాండే డాక్టర్ చక్రవర్తి న్యాయ నిర్దేశకులుగా వ్యవహరించారు

తెలుగు:- ప్రథమ బహుమతి, ఎ శేషగిరిరావు (ఓ యు సైన్సుకాలేజీ) ద్వితీయ బహుమతి: కుమారి బి లక్ష్మీకుమారి (సవజీవన్ కాలేజీ) తృతీయ బహుమతి: ఎ సి శర్మ (సికింద్రాబాద్ సైన్సు కాలేజీ) కుమారి వరానురాంబ (ఆంధ్ర మహిళా సభ) కుమారి అనసూయ (వనితా మహా విద్యాలయ).

శ్రీ లక్ష్మీరంజన్ న్యాయనిర్దేతగా వ్యవహరించారు.

ఉర్దూ:- ప్రథమ: మీర్జా యూసుఫ్‌బేగ్ (అన్వరులూం సాయంకళాశాల) ద్వితీయ: కుమారి నఫీద్ బిల్‌గ్రామి (ఆర్ బి వి ఆర్ ఆర్ కళాశాల) మహ్మద్ ముంతాజ్ అలీ అన్వరులూం కాలేజీ) తృతీయ: బాకిర్ అబ్బాస్ (ఓ యు ఆర్ట్స్ కాలేజ ఎం. జమీలుద్దీన్ (అన్వరులూం కాలేజీ).

డాక్టర్ ఎస్. హెచ్ ఖాద్రీ, డాక్టర్ దిలావర్ అలీ, శ్రీ జాలూన్ న్యాయ నిర్దేతలు

బి. యార్ బాబ్‌లో అన్వరుల్ కళాశాలకు టిమ్‌ప్రైజ్, ప్రథమ: మహ్మద్ అలీ, (అన్వరులూం కాలేజీ) ద్వితీయ మీర్ మహ్మద్‌అలీ, కాలేజ్‌ఆఫ్ ఆర్కిటెక్చర్) కుమారి నయీదా అన్వర్ ఫాతిమా (ఓ యు ఆర్ట్స్‌కాలేజీ)తృతీయ రషీద్‌వహీద్ (అన్వరులూం సాయం కళాశాల) కు లభించాయి

శ్రీ అక్బర్ హుసేన్, డాక్టర్ మోగ్నీ తబస్సుమ్, డాక్టర్ శశిరంజాన్ న్యాయ నిర్దేతలు

నేడు 15 వ బహుమతి ప్రదానం జరుగుతుంది.

దక్షిణమధ్య రైల్వే ప్రకటన

నెం: 4/71-72

ఇండియన్ రైల్వేస్ చట్టం 55-బి సెక్షన్ ప్రకారం సికింద్రాబాద్ అన్ క్లెయిమ్డ్ గుడ్స్/పార్సిల్స్ ఆఫీసు నోటీసు బోర్డులో ఉన్న జాబితా ప్రకారం యుక్తపి/గుడ్స్/పార్సిల్స్ ఆఫీసులో వున్నట్టి అన్ క్లెయిమ్డ్ గుడ్స్/పార్సిల్స్/పోయిన అన్ క్లెయిమ్డ్ వస్తువులు రాష్ట్రపతి తరఫున 1971 ఆగస్టు 27, 28 తేదీలు, శుక్ర, శని వారాల ఉదయం 10-00 గంటలకు బహిరంగ వేలంలో అమ్మబడును. వేలం పాటకుగల వస్తువుల నాణ్యత, రకం సరైనవని తెల్పుటకు రైల్వే పాలకవర్గం వారు బాధ్యత వహించరు మరియు వేలంపాటకుగల వస్తువులనుండి ఏదైన నిలిపివేయుటకు హక్కు గలిగి వున్నారు అమ్మకానికిగల వస్తువులు 26-8-71 గురువారం రోజు ఉదయం 11-00 నుండి 1-00 గంటల మధ్యాహ్నం 2-00 నుండి 5-00 గంటల వరకు తనిఖీ చేసుకోవచ్చును

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్
(క్లెయిమ్స్)
సికింద్రాబాద్-25

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్, లోంక్‌పూర్‌లోవున్న అస్థి మున్సిపల్ నెం: 1-4-170 లో గల యజమానులైన శీలా మల్లయ్యగారి కుమారులు సర్వశ్రీ శీలా శేషాలం శీలా వెంటయ్య లోంక్‌పూర్ నివాసుల నుండి వాళ్లయింటు కొనదలచియున్నాడు

పైన పేర్కొన్న ఆస్తికి ఎవరికైన ఏవిధమైన హక్కు అభ్యంతరం వున్న యెడల వారి వద్ద వున్న అన్నివిధములైన దస్తావేజులు యు కంగా ప్రకటన తేదీ నుండి 15 రోజులలోపు వచ్చి నాతో సంప్రదించవలెను లేని యెడల అమ్మకం వ్యవహారం పూర్తిచేయబడును

గంగారామ్
బి ఎస్ సి; ఎల్ ఎల్ బి
ఎడ్వొకేట్
5-3-387 ఉస్మాన్‌గంజ్
హైదరాబాద్-ఆ. ప్ర.
(ఆర్-4948)

క్రీడా భూమి

సింగపూర్‌లో మన హాకీజట్టు నాల్గవ విజయం

సింగపూరు, ఆగస్టు 12 (ఏ పి)

ఇక్కడ జరుగుతున్న పెసా సుదీర్ హాకీ పోటీలలో ఇండియాజట్టు నేడు జపాన్‌ను 2-0 గోలుతో ఓడించి వాళ్లపై విజయాన్నికూడా సాధించినది

ఇండియాజట్టుకు సింగపూరు హాకీ టెడిలీ లభించలేదు ఆదివారంనాడు మ్యూజిలాండ్ జట్టులో జరిగే ఫైనల్స్‌లో ఢీ తేనుకుంటే దాలు.

క్రికెట్

వర్షంవల్ల ఆటనిలుపుదల

లీడ్స్ ఇంగ్లండ్ ఆగస్టు 12 (రాయిటర్)

భారత, యార్క్‌షైర్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ మ్యాచ్‌లో నేడు రెండవ రోజు ఆట లంచ్ విరామ సమయం తర్వాత వర్షం కురియడంతో ఆగిపోయింది.

లంచ్ విరామ సమయంవరకు యార్క్‌షైర్ జట్టు మూడువికెట్ల నష్టానికి 137 పరుగులు చేసారు.

రేపు, ఎల్లుండి ఫుట్‌బాల్ పోటీలు

హైదరాబాద్, ఆగస్టు 12 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యాన రెండవ మూడవ డివిజను జట్లమధ్య జరిగే ఫుట్‌బాల్ పోటీలు ఈ నెల 14వ తేదీన గోషామహల్ పోలీసు స్టేడియంలో ఉదయం 10-30 గంటలకు తిరిగి వగలు 2-30 గంటలకు జరుగుతాయని అసోసియేషను కార్యదర్శి శ్రీ కరీముద్దీన్ నేడు ప్రకటించారు

మొదటి డివిజన్‌జట్ల ఫుట్‌బాల్‌పోటీలు సికింద్రాబాదు ఉప్పల్ మైదానంలో 15వ తేదీ ఆదివారం వగలు 8-30గంటలకు జరుగుతాయి

డిసెంబర్ 18 నుండి నగరంలో టేబుల్ టెన్నిస్‌పోటీలు

బెంగుళూరు, ఆగస్టు12

33వ జాతీయ అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలు హైదరాబాదులో డిసెంబరు 18 నుండి 26వరకు జరుగుతాయని టేబుల్ టెన్నిస్ సమాఖ్య అధ్యక్షులు శ్రీ టి డి రంగరామానుజం నేడు పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

ఈ పోటీలలో పాల్గొనడానికి జపాన్, స్వీడన్ లేదా యుగోస్లావియా జట్లను ఆహ్వానించ తలపెట్టినట్లు ఆయన ప్రకటించారు

వదరొండవ ఆసియా టేబుల్ టెన్నిస్ పోటీలు బెంగుళూరులో వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 5 నుండి 13 వరకు జరుగుతాయి.

ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ అండ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

హైదరాబాద్-12

మామూలు అటెన్సులతో రు 140-9-280 - 10-280 టీం స్కేలుతో సంస్కృతం, తెలుగువండితులవదవులకు 26-8-1971 తేదీ వరకు డైరెక్టర్ ఆఫ్ స్టేట్ ఆర్చివ్స్, తార్నాక హైదరాబాద్-7 వారు దరఖాస్తుల కోరుచున్నారు ఈ పదవులు తాత్కాలికమైనవి సాధారణ పదవీ కాలంలో కొనసాగింపబడును.

1. సంస్కృత పండితులు- 4 పదవులు

1. విద్యా యోగ్యతలు (నేరు రిక్రూట్‌మెంట్)

(1) శిరోమణి లేదా విద్యావధి లేదా ఉభయభాషా ప్రవీణ లేదా బి ఓ ఎల్. (సంస్కృతం), డిగ్రీ లేదా ఎమ్ ఓ ఎల్. (సంస్కృతం : సాధారణ డిగ్రీ లేదా ఇండియాలోని ఏ యూనివర్సిటీలో నైన పొందిన సమానమైన డిగ్రీ కలిగి వుండవలెను

2 ఎన్నిక చేసుకొనునట్టి సంవత్సరం జూలై 1వ తేదీకి 55 సంవత్సరాలు నిండి లేదా నిండుటకు వున్నట్టివారు అనర్హులు. రిసర్చ్ స్కాలర్లుగాగాని ప్రాచ్యప్రతుల లిపీ చేయుటలో యోగ్యతలు లేదా అనుభవం వున్నట్టి అభ్యర్థుల విషయంలో ఈ వయః పరిమితి 65 సం. వరకు వుంటుంది.

2 విద్యాయోగ్యతలు (ట్రాన్స్‌ఫర్ ద్వారా)

1. శిరోమణి, విద్యావధి, లేదా ఉభయభాషాప్రవీణ లేదా బి. ఓ ఎల్. (సంస్కృతం) డిగ్రీ లేదా ఎమ్ ఓ ఎల్. (సంస్కృతము) సాధారణ డిగ్రీ లేదా ఇండియాలోని ఏ యూనివర్సిటీలోనైన పొందిన సమానమైన డిగ్రీ కలిగి వుండవలెను

2. ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు లేదా ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సర్వీసులో కనీసం 5 సంవత్సరాల సర్వీసు కలిగివుండవలెను

నోటు:- సంస్కృతం అన్ని సబ్జెక్టులలో యోగ్యతలు కలిగివున్నట్టిఅభ్యర్థులు కూడా యీ పదవులకు దరఖాస్తు పంపవచ్చును.

2. తెలుగు పండితులు- 3 పదవులు

1. విద్యాయోగ్యతలు: (నేరు రిక్రూట్‌మెంట్)

(1 ఉభయభాషాప్రవీణ లేదా భాషాప్రవీణ బి ఓ ఎల్ (తెలుగు) లేదా ఎమ్ ఓ. ఎల్ తెలుగు) లేదా సంస్కృతంలో తెలుగు విద్వాన్ లేదా ఇండియాలోని ఏ యూనివర్సిటీలోనైన సమానమైన డిగ్రీ పొందివుండవలెను

2) ఎన్నిక చేసుకొనునట్టి సంవత్సరం జూలై 1వతేదీకి 55 సంవత్సరాలు నిండి లేదా నిండుటకు వున్నట్టివారు అనర్హులు, రీసర్చ్, స్కాలర్లుగాగాని, ప్రతులు కాపీ చేయుటలో యోగ్యతలు లేదా అనుభవం వున్నట్టి అభ్యర్థుల విషయంలో యీ వయఃపరిమితి 65సం: వరకు వుంటుంది.

2 విద్యాయోగ్యతలు (ట్రాన్స్‌ఫర్ ద్వారా)

(1) ఉభయభాషా ప్రవీణ లేదా భాషాప్రవీణ, లేదా బి ఓ ఎల్ (తెలుగు) లేదా ఎమ్.ఓ ఎల్ (తెలుగు) లేదా సంస్కృతంలో తెలుగు విద్వాన్ లేదా ఇండియాలోని ఏ యూనివర్సిటీలోనైన సమానమైన డిగ్రీ పొందివుండవలెను

(2 ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు లేదా ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సర్వీసులో కనీసం 5 సం. సర్వీసు కలిగి ఉండవలెను

వడ్లమూడి గోపాలకృష్ణయ్య
జాయింట్ డైరెక్టర్
ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ అండ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ స్టేట్ సెంట్రల్ లైబ్రరీ బిల్డింగ్,
అఫ్జల్‌గంజ్ హైదరాబాద్ ఆ.ప్ర.-12

సమాచారం

శనివారం
14-8-1971
హైదరాబాద్-ఏ

వసారము 1

ఉ 6-00 వందేమాతరం, 6-12 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40నూ కిమ్మకాపరి 6-45 వాద్యసంగీతం 7-12 ఆంగ్లంలో వార్తలు 7-14 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 గానసుధ 7-45 చిత్రసీమ 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 విజయవాడ వరె 8-00 వాతావరణ సూచన. వసారసమా ప్తి

వసారము 2

12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 వాద్య గోష్ఠి 1-30 మల్లయోగ్యుల అంజనిగాత్రం 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 వాతావరణ సూచన, చిత్రసీమ 2-30 బాలానందం 3-02 ఆంగ్లములో వార్తలు 3-04 వసార సమా ప్తి.

వసారము 3

సా 5-30 మల్లయోగ్యుల అంజనిగాత్రం 6-15 ప్రసార విశేషాలు 6-00 ఆంగములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-05 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం 6-30 ఇలు బాలికి 7-00 అనగ అనగ; కథానిక (పిల్లలకు) 7-15 తెలుగులో వార్తలు 7-15 ఇల్లూ బాలికి 7-30లలిత సంగీతం 7-45 వార్తాపాని 8-00 చిత్రసీమ 8-45 గీ మాలిక 8-45 హిందీలో వార్తలు (కడప మాత్రము 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 వృధివి:నాటిక 9-30అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే 11-00 హిందీలో వార్తలు 11-02 ఆంగ్లములో వార్తలు 11-04 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమా ప్తి.

హైదరాబాద్-ఏ
217.4 మీ (1380 కిలో హెర్ట్జ్)

వసారము 1

ఉ 5-30వందేమాతరం, 6-40ఈశ్వర అల్లా తేరేనామ్ 7-00 హిందీలో వార్తలు 7-02 విరామసంగీతం 7-05 యువవాణి 8-50 ఉర్దూలో వార్తలు 9-00 అబ్దుల్ కరీంఖాన్ 9-30 ప్రసార సమా ప్తి

వసారము 2

మ 2-00 రందాహ్‌సేన్ పారంగి 2-10 హిందీలో వార్తలు 2-20 పిల్మిగానే 2-30 కన్నడ కార్యక్రమము 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసారసమా ప్తి

వసారము 3

సా 6-30 యువవాణి; 6-05 హిందీలో వార్తలు 6-10 యువవాణి 7-00 హిందీలో వార్తలు 7-02 యువవాణి 7-45 హిందీలో వార్తలు 7-50 యువవాణి 8-00 హిందీలో వార్తలు 8-02 విరామ సంగీతం 8-05 రందాహ్‌సేన్: పారంగి 8-25 ప్రాదేశిక సంగీత 8-45 హిందీలో వార్తలు 9-00 పిల్మ్‌గానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన, ప్రసార సమా ప్తి.

ఆకాశవాణి

పత్యేకాభివృద్ధి పథకాల అమలులో మందకొడితనం

తెలంగాణావ్యవహారాలపై కేంద్ర సహకార సంఘం అభిప్రాయపడినదని విధాన సభలో వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 12

తెలంగాణాలో గత కొమ్మిది నెలలో వ్యయం పెరుగుదల సంతృప్తికరంగా ఉన్నప్పటికీ ప్రత్యేక అభివృద్ధి పథకాల అమలు అనుకున్న దానికంటె మందకొడిగా ఉన్నది. తెలంగాణా ప్రాంతం సత్వరాభివృద్ధికిగాను కేటాయించిన ప్రత్యేక నిధులను సత్వరంగా వినియోగించడంద్వారా ఆ ప్రాంతంలోని ప్రజల ఇబ్బందులను చాలావరకు తొలగించవచ్చును.

తెలంగాణా వ్యవహారాలపై కేంద్ర ప్రభుత్వం నియమించిన సహకార సంఘం గత మే 11వ తేదీ జరిపిన మూడవ సమావేశం పై విధంగా అభిప్రాయం వెలిబుచ్చినదని నేడు విధానసభలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి తెలియచేశారు ఇతర విషయాలతోపాటు గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణ కార్యక్

అప్సర
టాల్‌డర్యా హైదరాబాద్
13, 14, 15, తారీఖులు
ఉదయం 11-30 గం
"రణభేరి"
తా:- కాంతారావు రామకృష్ణ, రాజనాల రాజబాబు, వాణిశ్రీ రాజశ్రీ

కమల్
హైదరాబాద్
13, 14, 15 తారీఖులు
ఉదయం 11 30 గం
సర్కార్ ఎక్స్‌ప్రెస్
తా:- కృష్ణ, విజయనిర్మల, రాజబాబు, విజయలలిత

6వ సంయుక్తవారం
సంగీత ప్రియులకు కావ్యమైన సంగీతమిచ్చే చిత్రం
ఎన్ సి సిప్పీ సమర్పించు
శ్రీ అంబికాచిత్ర వారి
"పర్వానా"

కటినటులు: నవీన్‌నిశ్చల్, అమితాబ్‌బచ్చన్ మౌగితాబాలి, లలితాపావర్ హెలెన్ శత్రుఘ్నసిన్హా, ఓంప్రకాష్
దర్శకత్వం: జ్యోతిస్వరూప్
సంగీతం: మదన్‌మోహన్
అశోక్ హైదరాబాద్ 3 ఆటలు: 8-15, 6-30, 9-30
అజంతా సికిందరాబాద్
—వి. మరిదేశ్వరరావు అండ్ కం రిలీజ్

అడ్వాన్సుబుకింగ్ క్రిక్కిరిసి పోవుచున్నది
కొద్ది సీట్లు మాత్రమే గలవు
వెంటనే వచ్చి మీ సీటును
ఉ: 10-00 నుండి 12-30 లేదా
సా: 4-00 నుండి 8-00 గంటల మధ్య బుక్ చేసుకోండి
sangeet AIR CONDITIONED 70 mm
నేడే మ. 3-30కు విడుదల
AIR PORT 70mm TOD-AO
ఎయిర్ పోర్ట్
ఆటలు: 3-30, 6-30, 9-30
మొదటి 4 వారాలు కాంప్లిమెంటరీలు రద్దు
సికిందరాబాద్ రోటరీక్లబ్‌వారిచే
నేడే సాయంత్రం 6-30కు
గొప్ప భారీటి షో

7వ సంయుక్త వారం
వాసంతి సమర్పించు
శ్రీకల్పాలయా
భలేపాప

దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు
నిర్మాత: వాసంతి B.A.
ఆశ్రమిలో
బసంత్ హైదరాబాద్ రోజూ 2-30, 6-30, 9-30.
అంజలి సికిందరాబాద్
లక్ష్మి-వరంగల్
నటరాజ్ మహబూబ్‌నగర్
అంబే ఖమ్మం

11వ సంయుక్త వారం:
సుందర్‌లాల్ నహాతా సమర్పించు
విజయలక్ష్మి పిక్చర్స్
ప్యార్‌కి కహానీ
(ఈస్మన్‌కలర్)
తనూజ, అమితాబ్‌బచ్చన్, వరీదాజలాల్, అనిల్ ధావన్, ప్రేమ్‌చోప్రా
రామకృష్ణ-35ఎం.ఎం.
ఎయిర్‌కండిషన్డు
రోజూ 3 ఆటలు 3-00 6-15, 9-30

10వ సంయుక్త వారం
విశ్వభారతి ప్రొడక్షన్స్
శ్రీమంతుడు
దర్శకత్వం: పి.పుల్లయ్యగారు
నిర్మాత: కె.రాధాకృష్ణమూర్తి

వెంకటేశ-హైదరాబాద్
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30
రామా-వరంగల్

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.R. Editor: Gora Sastry.

ముక్తిఫౌజు బాంబు దాడిలో 19 మంది పాకిస్తానీలకు గాయాలు

ఢాకా, ఆగస్టు 12 (ఎ.పి)

ముక్తిఫౌజుదళాలు మొన్నరాత్రి ఢాకాలోని ఇంటర్ కాంటినెంటల్ హోటల్‌పై బాంబులతో దాడి జరపగా 19 మంది పాకిస్తానీయులు, ఒక అమెరికన్ గాయపడినారు

ఈ సంఘటన జరిగిన అనంతరం పాక్ సైనికులు ఢాకా వీధులలో గస్తీ తిరిగారు

నగరంలో గోకులాష్టమి

హైదరాబాద్ ఆగస్టు 12

నల్లకుంటలోని శంకరమఠంలో యీ నెల 13, 14 తేదీలలో శ్రీ సుబ్రహ్మణ్య సమాజం ఆధ్వర్యాన గోకులాష్టమి ఉత్సవాలు నిర్వహిస్తారు 13వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలనుండి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

చిలకలగూడా ప్రాంతంలోని లైన్ బజార్‌లో దేవస్థాన కమిటి ఆధ్వర్యాన ఈనెల 13వ తేదీ ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటలవరకు గోకులాష్టమి ఉత్సవం జరుగుతుంది.

ముజీబ్‌పై విచారణపట్ల అమెరికా ఆందోళన

వాషింగ్టన్, ఆగస్టు 12 (ఎ ఎస్ పి.)

షేక్ ముజీబుర్ రహమాన్‌పై విచారణ జరిపించడంవల్ల తాము ఆందోళన చెందుతున్నట్లు పాకిస్తాన్ రాయబారి హిలాలీకి అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్ నిన్న తెలిపారు

రాష్ట్రంలో అనావృష్టి
పట్లముఖ్యమంత్రి ఆందోళన

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్ ఆగస్టు 12

దేశ పజలలోని వివిధ వర్గాలలో విచిన్న అంశాలపై తీరని ఆసంతృప్తి పేరుకుపోయినప్పటికి సమైక్యతాభావం అంతర్యాహినిగా అలముకొని పోయినదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు

హైదరాబాద్ రోటరీక్లబ్ సభ్యులను ద్దేశించి రిట్జ్ హోటల్‌లో గత సాయంత్రం ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు

రాష్ట్రంలోని అనావృష్టి పరిస్థితులను, కాటక పరిస్థితులను గూర్చి, గత సంవత్సరత వచ్చిన తుపానులు వరదలను గూర్చి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి "రాజకీయనాయకులంటే నాకు భయంలేదు కాని రాష్ట్రంలోని కాటక పరిస్థితులుమాత్రం నన్ను బాగా భయపెడుతున్నాయ్" అనిఅన్నారు.

రాష్ట్రంలో సాగులోఉన్న ప్రాంతంలో నగానికి తక్కువ ప్రాంతంలో మాత్రమే యీ యేడు సాగుచేసారు వర్షాలులేక ఆ చెలుకూడా ఎండిపోతున్నాయ్ అన్నారు

ప్రజోపయోగ కార్యక్రమాలను చేపట్టినందుకు రోటరీ క్లబ్‌ను అభినందించారు

నేపాల్ శాంతి సంఘం హర్షం

కాట్మాండు ఆగస్టు 12

నేపాల్ శాంతి సంఘం ఆఫ్రికా ఆసియా దేశాల నేపాల్ మిత్రసంఘమూ, భారత సోవియట్ దేశాల మధ్య ఒప్పందం కుదరడంవల్ల హర్షం ప్రకటించాయి

నేపాల్ అధికార వర్గాలు మాత్రం వ్యాఖ్యానించలేదు.

నారాయణఖేడ్ సమితిని కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

సంగారెడ్డి, ఆగస్టు 12

నారాయణఖేడ్ పంచాయతీ సమితికి చెందిన నిజాంపేట గ్రామంలో 9 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన భారత మహిళామండలి భవనానికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖమంత్రి శ్రీని రాజనరసింహ ఇటీవల ప్రారంభోత్సవం చేసారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభావేదికి మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్ పేములు అధ్యక్షత వహించారు.

సమితి గ్రామాలలోని ప్రజల అవసరాలను వివరిస్తూ వర్షాభావం వల్ల సమితి ప్రాంతంలో కాటక పరిస్థితులు సంభవించాయనీ రైతులనుండి బకాయి వసూళ్ళు నిలుపుదల చేయాలనీ సమితి ప్రాంతం కరువు ప్రాంతంగా ప్రకటించాలనీ, కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ పైడి నారాయణరెడ్డి తమ ప్రసంగంలో మంత్రి కలెక్టర్‌లకు విజ్ఞప్తి చేసారు.

జిల్లా కలెక్టర్ శ్రీ పేములు, మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. నరసింహారెడ్డి ప్రసంగించారు.

శ్రీరాములు వందనసమర్పణ చేసారు

అంధుల పర్వతారోహణ

టోక్యో, ఆగస్టు 12 (ఎ పి)

అంధులన ముగ్గురు పురుషులు, ఇద్దరు స్త్రీలు ఒక జర్మనీ పెపర్ జాగిలం సహాయంతో ఈ నెల 9 వ తేదిన 4,466 మీటర్ల ఎతుగల ఫుజి శిఖరాన్ని అధిరోహించారు

జాగిలం సహాయంతో పర్వత శిఖరం అధిరోహించిన మొదటి అంధ వ్యక్తులు వీరేనని భావిస్తున్నారు ఇంతకుముందు కొందరు అంధులు ఇతర పర్వతారోహకుల సహాయంతో పర్వతశిఖరం చేరుకున్నట్లు తెలిసింది.

ఈ ఐదుగురు పై శిఖరాన్ని అధిరోహించడానికి 8 గంటలు పట్టింది అయితే వీరు క్రిందికి దిగిరావడానికి అంతకంటే తక్కువ వ్యవధే తీసుకున్నారు

పంగూరు గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా

(ఆంధ్రభూమి విలేకరి)
అచ్చంపేట, ఆగస్టు 12

కల్వకుర్తి తాలూకా పంగూరు గ్రామములో విద్యుచ్ఛక్తి సరఫరాకు ఇటీవల విధానసభ సభ్యుడు శ్రీ మహేందర్‌నాథ్ ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఎల్ పాండురంగారెడ్డి అధ్యక్షత వహించారు

అంతకుముందు పంగూరు గ్రామ సర్పంచ్ శ్రీ నరసింహారావు అతిథులకు స్వాగతం చెప్పారు.

కల్వకుర్తిలోని భూమి తనఖాబ్యాంక్ అధ్యక్షుడు శ్రీ కమలాకాంతరావు మాట్లాడుతూ వ్యవసాయాభివృద్ధికి రైతులు విద్యుత్ మోటార్లు పొందడానికిగాను అవసరమైన రుణాలను మంజూరు చేయడములో తాను శక్తికొలది సహాయపడగలనని హామీ ఇచ్చారు

గ్రామస్థుల అవసరాలను పరిష్కరించడంలో కృషిచేయగలనని అధ్యక్షోపన్యాసంలో శ్రీ పాండురంగారెడ్డి తెలియచేసారు

శ్రీ యతిరాజన్ వందన సమర్పణ చేసారు

నిజామాబాదుజిల్లాలో కరువు బాధితుల ఉపాధికల్పనకై అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం

అధికారులందరికీ ఉత్తర్వులు పంపినట్లు కలెక్టర్ ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, ఆగస్టు 12

నిజామాబాద్ జిల్లాలో అనావృష్టి కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడి కూలి జనానికి తిండి, పశువులకు మేత, త్రాగటానికి నీరు లభించనట్టి పరిస్థితి ఏర్పడటంవల్ల ఈ క్లిష్ట పరిస్థితిలో కూలి జనానికి గ్రామీణ వర్గానికి ఉపాధికల్పనకై తగు నిర్ణయాలు తీసుకొనేందుకు గాను జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. కె నరోయా ఇటీవల ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. రాజరెడ్డి, జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ రామరెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ భాస్కరరావు కలెక్టర్ పి. ఎ శ్రీ తాజుద్దీన్‌లు ఈ సమావేశానికి హాజరైనారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కె. నరోయా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్రాధీనత్వంలోని గ్రామాభివృద్ధి పథకం నిధులనుండి 12 లక్షల 50 వేల రూపాయలను గ్రామాలలో రోడ్ల మరమ్మతు, కొత్తరోడ్ల ఏర్పాటు కార్యక్రమాలూ ప్రాంతీయసంఘం నిధులనుండి 4 లక్షల 74 వేలూ, కరువు నివారణ నిధులనుండి 4 లక్షలూ బాధితులకు తక్కావీ ఋణాల పథకంనుండి 2 లక్షలు మంచినీటి పనులు ఏర్పాటు పథకంనుండి 1 లక్ష జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కరువుబాధితులైన శ్రామికవర్గానికి ఉపాధి కల్పనకై ఖర్చుచేయ నిశ్చయించామని తెలియ జేశారు.

కరువు తీవ్రంగా ఉన్న పర్గూర్ తాలూకాలో మరింత శ్రద్ధతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు

పిటికితోడు రోడ్డుబిల్డింగ్‌లకాక ఇంకా పూర్తిచేయకుండా మిగిల్చిన్న పనులను కూడా వెంటనే చేపట్టి తద్వారా శ్రామికులకు ఉపాధికల్పన జరిగేట్టు చేయాలని ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు.

నిజామాబాద్ పట్టణంలోనూ తాలూకా కేంద్రాలలోనూ మొత్తం 29చౌక బియ్యం డిపోలనుస్థాపించిన్నామనీ, కేంద్రప్రభుత్వ సంస్థ కొనుగోలు రేటు చొప్పున ఈ చౌక డిపోలకు బియ్యం సరఫరా చేస్తామని నిజామాబాద్ రైస్‌మిల్లర్లు బాగానం చేశారనీ శ్రీ నరోయా చెప్పారు

పశువులకు అవసరమైన గడ్డిని ఇతర ప్రాంతాలనుండి కొనుగోలు చేయడానికై తక్కావీ ఋణాలు మంజూరుచేసే ఏర్పాట్లు చేశామనికూడా ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ఆర్ డి ఓలకూ తహసిల్దార్లకూ అదేశాలు పంపామనికూడా ఆయన చెప్పారు.

ధర్మపురి ప్రాంతంలో కరువు పరిస్థితి

ధర్మపురి, ఆగస్టు 12

జగిత్యాల తాలూకా ధర్మపురి ప్రాంతంలో వర్షాభావంవల్ల పంటలు పూరిగా దెబ్బతిన్నాయి. బావులలో నీరు లేక కొన్నిగ్రామాలలో మంచినీటి ఇబ్బంది ఏర్పడింది. పశువులకు మేత లభ్యం కావడములేదు. ఈ పరిస్థితివల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయి

ఈ ప్రాంతంలో చౌకడిపోలు ఏర్పాటు చేయాలనీ పక్షగానం సరఫరాచేసి నత్వర సహాయ చర్యలు తీసుకోవాలనీ, ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలనీ త్రియుతులు పి. పోచయ్య, డి కిషన్‌రావు, వి రాంచందర్ ఒక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

హుజూరాబాద్ తాలూకాలో వర్షాలులేక పైర్లకు తీవ్రమైనష్టం

(ఆంధ్రభూమి విలేకరి)
హుజూరాబాద్, ఆగస్టు 12

హుజూరాబాద్ తాలూకాలో వరాలులేక జొన్న, పేరుశనగ మొదలైనపైరు ఎండిపోతున్నాయి. పెనరపంటకు జొంతపురుగువల్ల నష్టం కలుగుతున్నది. చెరువులలో నీరు లేనందున ఇంతవరకు రైతులు వరినాట్లుకూడా పోయలేదు

పంటలకు పరిగిన నష్టం గురించి గ్రామాల రైతులు రెవెన్యూ అధికారులకు తెలియచేసారు.

14వ సంయుక్త వారం!
ఈ వ సిప్పీ సమర్పించు
అందాజ్
ఈస్మన్ కలర్
సంగీతం శంకర్‌జైకిషన్
పమ్మికపూర్ హేమా లిని రాజేష్‌ఖన్నా అరుణ ఇరాని
జమరుద్-హైదరాబాద్ 3-15, 6-30 9-30
శ్రీరామ్-బోలారం 3-00 6-15 9-30

జెమినీ సమర్పించు
కల్యాణ మంటపం
మధుమూవీస్
(త్రివర్ణ యిలలచిత్రం)
దర్శకత్వం: వి.మధుసూదనరావు
17వ సంయుక్తవారం
దీపక్ హైదరాబాద్
సెలెక్ బోలారం
ఆటలసమయాలు: 3-00, 6-15, 9-30



నేడే మధ్యాహ్నం 12-30కు విడుదల
ఎడ్‌కే పొడక్షన్స్
'ఆప్‌ఆయే బహార్‌ఆయీ'
(ఈస్మన్ కలర్)



రాజేంద్రకుమార్, రాధన, రాజేంద్రనాథ్, ప్రేమ్‌చోప్రా
నిర్మాత దర్శకుడు మోహన్‌కుమార్
సంగీతం: లక్ష్మీకాంత్‌ప్యారేలాల్
లత స్కైలైన్ సుధ మినర్వా కల్పన
(ఎయిర్‌హార్ట్)హైదరాబాద్ అమీర్‌బాగ్ పాలిజంద సికిందరాబాద్ కవాడిగూడ
నేడు రేపు ఆదివారం 4 ఆటలు: 12-30, 3-30: 6-30, 9-30
ముందుగా టి సీట్లు రిజర్వుచేసుకోండి
జగర్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి
శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్
సతీ అనసూయ

శారద, జమున శోభన్‌బాబు, రాజ్‌బాబు జ్యోతిలక్ష్మి
బాలాజి (ముషీరాబాద్)
ఆటలు: 2-30, 6-15, 9-30
రాధాకృష్ణ మహబూబ్‌నగర్
రోజ్ కరీంనగర్
భాస్కర్ నల్గొండ
చంద్రకాంత్ రాయచూర్

నేడే 11-30కు ఉదయం ఆటతో గొప్ప విడుదల

కౌసవేని మూవీస్
బంగారు కుటుంబము
డైరెక్షన్: K.S.R.దాసు
కేఎస్ఆర్ మూవీస్
బంగారు కుటుంబం
అంజలి, గుమ్మడి, కృష్ణ, రాజశ్రీ, విజయనిర్మల, రామకృష్ణ
అల్లు రామలింగయ్య, రాజ్‌బాబు
నేడు రేపు, ఆదివారం రోజూ 4 ఆటలు ఉ. 11-30, 3-00, 6-30, 9-30
సాగర్ హైదరాబాద్
శ్యామ్ హైదరాబాద్
సంగమ్ హైదరాబాద్
అలంకార్ సికిందరాబాద్
నవీన్-వరంగల్
—శ్రీ శారద పిక్చర్స్ రిలీజ్